

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

బుధవారం | 27 | ఆగస్టు | 2025 | పేజీలు : 19


### యూరియా కొరకు రహదారిపై

## రైతుల బైఠాయింపు

యూరియా కొరత పై భగ్గుమన్న రైతులు

క్యూలో పెట్టిన చెప్పులు,చెట్ల కొమ్మలు

రైతులకు యూరియా అందించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

ఇనుగుర్తి రైతు వేదిక ముందు రైతుల ఆందోళన



ఇనుగుర్తి, ఆగస్టు 26, మేజర్ న్యూస్ (సూర్య): రాష్ట్ర వ్యాప్తంగా యూరియా కొరత ఉన్నప్పటికీ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం, రైతులను చిన్న చూపు చూడడంతో యూరియా కొరతపై ఒక్కసారిగా భగ్గుమన్న రైతులు ఇనుగుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవ సాయ సహకార సంఘానికి యూరియా వస్తుందనే సమా చారం రైతులకు ముందుగానే అందడంతో తెల్లవారక ముందే రైతు వేదిక ముందు బారులు తీరారు. అంతేగాక తమతో తెచ్చుకున్న చెప్పులను సైతం క్యూలో ఉంచారు. మరి కొందరు చెట్ల కొమ్మలను తెంచి క్యూలో పెట్టారు. అంతటితో ఆగకుండా కేసముద్రం మిగతా 2లో..

# భజే వినాయకం

తొలి పూజకు వేళాయె

ఊరూ, వాడా పండుగ సందడి

నవరాత్రి ఉత్సవాలకు ముస్తాబైన మండపాలు

వేడుకలకు సిద్ధమైన వైవిధ్యభరిత గణపతి మూర్తులు

ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్న ఉమ్మడి జిల్లా

నేడు వినాయక చవితి



సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, ఆగస్టు 26...

తొలి పూజలు అందుకునేందుకు విఘ్నేశ్వరుడు సిద్దమయ్యాడు. పేద, ధనిక తేడా లేకుండా అందరూ బుధవారం తమ ఇళ్ల లో గణపతి విగ్రహాలను ప్రతిష్టించి పూజాదులు నిర్వహించనున్నారు. గల్లీ గల్లీలో మండపాలను ఏర్పాటు చేశారు. నవరాత్రులు పూజలు చేసేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసుకున్నారు. వివిధ రూపాల్లోని బొజ్జ గణపయ్య ప్రతిమలను జిల్లా కేంద్రాల నుంచి గ్రామీణ ప్రాంతా లకు మంగళవారమే తరలించారు. మండపాలు విద్యుత్ దీపాలతో ముస్తాబయ్యాయి. ఆది దేవుడికి పూజలు.. మిగతా 2లో..

## చైన్ స్నాచర్ అరెస్ట్

23 లక్షల 50 వేల విలువ గల 237 గ్రాముల బంగారం స్వాధీనం

మూడు ద్విచక్ర వాహనాలు పదివేల రూపాయల నగలు సీజ్

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



2 లో




## యూరియా కొరకు రహదారిపై
# రైతుల బైఠాయింపు



మొదటి పేజీ తరువాయి..

తొర్రూర్ ప్రధాన రహదారిపై ధర్నాకు దిగడంతో రాకపోకలు నిలిచిపోయాయి. ఒక రైతుకు ఒకే యూరియా బస్తా ఇస్తున్నారని అది కూడా కొంతమంది రైతులకు దొరకడం లేదంటూ కొందరు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. నాట్లు వేసి నెల దాటిన సరిపడా యూరియా అందకపోవడంతో పొలాలు ఎర్రబడుతున్నాయని రైతులన్నారు. తక్షణమే మండలానికి సరిపడా యూరియాను అందించాలని వైద్య వేదిక ముందు ఆందోళన చేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తమను నిండా ముంచుతున్నాయని ఈ సందర్భంగా మండిపడ్డారు. ఈ సమాచారాన్ని తెలుసుకున్న మండల వ్యవసాయ అధికారి భూక్య మహేందర్ నాయక్ పోలీసుల సహకారంతో రైతులకు నచ్చజెప్పి ప్రతి రైతుకు యూరియా అందిస్తామని రైతులకు టోకెన్లు ఇచ్చి సమస్యను తాత్కాలికంగా పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం ఎస్సై కరుణాకర్, వ్యవసాయ విస్తరణ అధికారి భాస్కర్ మరియు రైతులు పాల్గొన్నారు.

## ఐసిసిసి లోని అన్ని మాడ్యూల్స్ సమర్థవంతం గా పని చేయాలి

**నగర మేయర్ గుండు సుధారాణి**

**కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి ఐసిసిసి లో వివిధ మాడ్యూల్స్ పరిశీలన**



వరంగల్ టౌన్, ఆగస్టు 26 మేజర్ న్యూస్ సూర్య: ఇంటిగ్రేటెడ్ కమాండ్ సెంటర్ (ఐసిసిసి) లోని అన్ని మాడ్యూల్స్ సమర్థవంతంగా పని చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయం లో గల ఐ సి సి సి కేంద్రం లో సిటీ లెవెల్ బెనిఫిట్స్ లో భాగం గా వివిధ మాడ్యూల్స్ పై దృశ్య మాధ్యమం ద్వారా నిర్వాహకులు వివరించిన సమావేశంలో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి మేయర్ పాల్గొన్నారు. ఈ సందర్భం గా ఐసిసిసి లో ఉన్న అన్ని మాడ్యూల్స్ పెలికాన్ సిస్టమ్స్ వి ఎం డి లు, వెహికల్ ట్రాకింగ్ సిస్టం , జిఐఎస్ సిస్టం అన్నింటి పనితీరును దృశ్య మాధ్యమం ద్వారా పరిశీలించిన మేయర్, ఐ సి సి సి పనితీరును మెరుగుపరచడానికి తగు సూచనలు చేస్తూ ఐసిసిసి లో ఉన్న డేటాను జీడబ్ల్యూఎంసి ఏ విధంగా ఉపయోగించుకోవాలో, మరింత సమర్థంగా డేటాను ఏ విధంగా సేకరించాలో పలు అంశాలపై తగు సూచనలు చేశారు. సమయానుకూలంగా వివిధ అంశాలను అప్డేట్ చేయాలని, కొన్ని కాంపోనెంట్స్ సరిగా లేవని, వాటిని సవరించాలని, జి ఐ ఎస్ కు సంబంధించిన అన్ని మ్యాపులను అప్డేట్ చేయాలని, నీటి సరఫరా, డ్రైనేజీ నెట్ వర్క్ కు సంబంధించిన జీ ఐ ఎస్ లేయర్స్ ను పరిశీలించిన మేయర్, కమిషనర్ సమర్థవంతంగా నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి, సి హెచ్ ఓ రమేష్, ఇంచార్జి ఎస్ ఈ, సిటీ ప్లానర్ మహేందర్, రవీందర్ రాడేకర్, ఏం హెచ్ ఓ డా.రాజేష్ ,ఈ ఈ మాధవి లత, డి ఈ కార్తీక్ రెడ్డి ,ఐసిసిసి ప్రతినిధులు పాల్గొన్నారు.

# భజే వినాయకం

మొదటి పేజీ తరువాయి..

భక్తి పాటలతో గల్లీ గల్లీలో సంబరాలు నెలకొననుంది. విభిన్న రూపాల్లో వినాయకుడు కొలువు దీరనున్నాడు. దీంతో ఉమ్మడి జిల్లా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. బొజ్జ గణపయ్య కొలువు దీరనున్న మండపాలు సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి. విభిన్న ఆకృతులలో రూపొందించిన వైవిద్య భరితమైన విగ్రమూర్తులు నేటి నుండి తొమ్మిది రోజుల పాటు భక్త కోటికి కనువిందు చేయనున్నాయి. బొజ్జ గణపయ్య భక్తుల నిత్య పూజలు అందుకోనున్నాడు. ఉమ్మడి జిల్లాలో పర్యావరణ హితమైన విగ్రహాల పట్ల అవగాహన పెరిగింది. దీంతో మండపాల్లో ఏర్పాటు చేసే విగ్రహాలు మినహాయించి ఇళ్లలో చాలా వరకు మట్టి విగ్రహాలనే ప్రతిష్టిస్తున్నారు. అనేక స్వచ్ఛంద సంస్థలు , కాలుష్య నియంత్రణ మండలి వంటి ప్రభుత్వ సంస్థలు భారీ సంఖ్యలో మట్టి విగ్రహాలను ఉచితంగా అందచేశారు.

### మార్కెట్ కు చవితి శోభ....

వినాయక చవితి ని పురస్కరించుకుని మంగళవారం మార్కెట్లు కిట కిటలాడాయి. పూలు, పండ్లు , పత్రి , ఆరటి, మామిడి ఆకులు, ఇతర పూజా సా



మాగ్రి కి పుల్ డిమాండ్ కనిపించింది. వినాయక విగ్రహాల స్టాల్స్ వద్ద భక్తుల సందడి నెలకొంది. వివిధ స్వచ్ఛంద సంస్థలు మట్టి విగ్రహాలను ఉచితంగా అందిస్తున్నప్పటికి కొనుగోళ్ల హవా కనిపించింది. పండుగ నేపథ్యంలో మార్కెట్లో పూజా సామాగ్రి కొనుగోళ్ల తో సందడి నెలకొంది.

# చైన్ స్నాచర్ అరెస్ట్

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఆగస్టు 26 మేజర్ న్యూస్ : వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నిర్మానుష్య ప్రదేశాల్లో రోడ్లపై ఒంటరిగా వెళ్తున్న మహిళలే లక్ష్యంగా వారి మెడల్లో చైన్ స్నాచింగ్లతో పాటు ద్విచక్రవాహన చోరీలకు పాల్పడుతున్న నిందితుడిని కెయూసి, సిసిఎస్ పోలీసులు సంయుక్తంగా కలిసి అరెస్టు చేశారు. అరెస్టు చేసిన నిందితుడి నుండి సూమారు 23లక్షల 50వేల రూపాయల విలువ గల 237గ్రాముల బంగారు పుస్తెల తాళ్ళు, గొలుసులు, మూడు ద్విచక్ర వాహనాలు, పదివేల రూపాయల నగదు, ఒక సెల్ ఫోన్ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అరెస్టుకు సంబందించి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ వివరాలను వెల్లడిస్తూ హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం దామెర ప్రాంతానికి చెందిన మంతుర్తి హరీష్ ప్రస్తుతం హన్మకొండ రెడ్డి కాలనీలో అద్దె ఇంటిలో నివాసం ఉంటున్నట్లు తెలిపారు. నిందితుడు డిగ్రీ వరకు చదువు పూర్తి చేసిన ఓ సిమెంట్ కంపెనీలో క్వాలిటీ టెక్నిషన్గా హైదరాబాద్లో పనిచేసేవాడని పేర్కొన్నారు. ఇదే క్రమములో మొదటగా ఈ ఏడాది ఇదే సిమెంట్ కంపెనీలో ఇంజనీర్గా పనిచేస్తున్న సహో ఉద్యోగి ఇంటిలో బంగారు గోలుసు చోరీకి పాల్పడి దానిని స్థానిక మణిప్పురం గోల్ లోన్ కంపెనీలో తాకట్టు పెట్టగా వచ్చిన డబ్బుతో నిందితుడు జల్సాలు చేశాడని తెలిపారు. ఈ సంఘటలో నిందితుడుని స్థానిక నెరెడ్మెట్ పోలీసులు ఈ ఏడాది అరెస్టు చేసిన జైలుకు తరలించారు. బెయ్లి విడుదలైన నిందితుడిలో ఏలాంటి మార్పు రాకపోగా తన జల్సాలకు అవసరమైన డబ్బు తన వద్ద లేకపోవడంతో నిర్మానుష్య ప్రదేశాల్లో ఒంటరిగా రొడ్డుపై వెళ్తున్న మహిళల మెడలో చైన్ స్నాచింగ్లకు పాల్పడి వాటిని అమ్మగా వచ్చిన డబ్బుతో జల్సాలు చేద్దామనుకున్న నిందితుడు ముందుగా చైన్ స్నాచింగ్ చేసేందుకు ద్విచక్ర వాహనాన్ని చోరీ చేసి చైన్ స్నాచింగ్లకు పాల్పడేవాడు. ఇదే రీతిలో నిందితుడు వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మొత్తం పది చైన్ స్నాచింగ్లు, మూడు ద్విచక్ర వాహన చోరీలకు పాల్పడినట్లు తెలిపారు. ఇందులో కెయూసి పోలీస్ స్టేషన్ పరిధిలో మూడు, రాయపర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు, అలాగే






సుబేదారి, కాజీపేట,హసన్పర్తి, కమలాపూర్, కరీంనగర్ జిల్లాలోని చిగురుమామిడి పోలీస్ స్టేషన్ల పరిధిలో ఒకటి చొప్పున చైన్ స్నాచింగ్ చోరీలకు పాల్పడగా, హన్మకొండ, హసన్పర్తి, సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పోలీస్ స్టేషన్ల పరిధిలో నిందితుడు మూడు ద్విచక్ర వాహన చోరీలకు పాల్పడినట్లు పేర్కొన్నారు. ఈ వరుస చైన్ స్నాచింగ్ చోరీలపై అప్రమత్తమైన పోలీసులు క్రైమ్స్, హన్మకొండ ఏసిపిల అధ్వర్యంలో ప్రత్యేక బృందాలతో దర్యాప్తు చేపట్టారు. పోలీసులకు అందుబాటులో ఉన్న టెక్నాలజీని వినియోగించుకోని నిందితుడుని గుర్తించిన పోలీసులు పక్కా సమచారంతో మంగళవారం ఉదయం పోలీసులు యాదవ్నగర్ క్రాస్ రోడ్డు వద్ద వాహనలు కెయూసి, సిసిఎస్ పోలీసులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో చోరీ చేసిన బంగారు గోలుసులను విక్రయించేందుకు అనుమానస్పదంగా చోరీ చేసిన ద్విచక్ర వాహనంపై వస్తున్న నిందితుడు రొడ్డుపై తనిఖీలు చేస్తున్న పోలీసులను చూసి తప్పించుకొని పారిపోతుండగా నిందితుడుని పోలీసులు పట్టుకొని తనిఖీ చేయగా నిందితుడి వద్ద బంగారు గొలుసును గుర్తించిన పోలీసులు నిందితుడిని అదుపులో తీసుకొని విచారించగా నిందితుడు పాల్పడిన చైన్ స్నాచింగ్, ద్విచక్ర వాహన చోరీలను అంగీకరించాడు. నిందితుడు ఇచ్చిన సమాచారంతో అతను నివాసం ఉంటున్న అద్దె ఇంటి నుండి పోలీసులు మిగితా చోరీ సోత్తును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.నిందితుడుని పట్టుకొవడంలో ప్రతిభ కబరిచిన క్రైమ్స్ డిసిపి గుణశేఖర్, క్రైమ్స్ ఏసిపి సదయ్య, హన్మకొండ ఏసిపి నర్సింహరావు, కెయూసి, సిసిఎస్ ఇన్స్పెక్టర్లు రవికుమార్, రాఘవేందర్, ఏఏఓ సల్మాన్ పాషా,సిసిఎస్ ఎస్.ఐ లు రాజ్కుమార్, శివకుమార్, హెడ్కానిస్టేబుళ్ళు అంజయ్య,జంపయ్య, కానిస్టేబుళ్ళు మధుకర్, చంద్రశేఖర్ , రాములు,నగేష్లతో కెయూసి పోలీస్ స్టేషన్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు.

# పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులనే పూజిద్దాం




జనగామ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 26, మేజర్ న్యూస్ సూర్య: వివిధ రంగులతో విష రసాయనాలతో తయారు చేసిన వినాయక ప్రతిమలు జలజీవ రాశులకు హాని కలిగిస్తున్నందున భక్తులు వినాయక చవితి పండుగ కు మట్టి ప్రతిమలను పూజకు వినియోగించి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ కోరారు. మంగళవారం పట్టణంలోని నెహ్రూ చౌక్ వద్ద మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సరఫరా చేసిన మట్టి విగ్రహాలను మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ భక్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ హితం కోరేందుకు వివిధ ఆకర్షణీయమైన రంగులతో తయారు చేసిన వినాయక ప్రతిమలు పూజలకు వినియోగించరాదని తద్వారా పర్యావరణ పరిరక్షణకు నష్టం వాటిల్లుతుందని రంగు రంగుల విగ్రహాలు నిమజ్జనంలో విష రసాయనాలు వెదజల్లడం ద్వారా జల కాలుష్యాన్ని పెంచుతాయని, తద్వారా జల జీవరాశులు అంతరించిపోతాయి అన్నారు. మట్టి ప్రతిమ లను పూజించి సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షిస్తూ పర్యావరణ పరిరక్షణలో




ప్రతి ఒక్కరం భాగస్వాములమవుదామన్నారు. కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చెత్త తరలింపు వాహనాల మరమ్మత్తు లో జాప్యాన్ని ఉపేక్షించేది లేదు

### నగర మేయర్ గుండు సుధారాణి కమిషనర్ తో కలిసి వాహన షెడ్, ట్రాన్స్ ఫర్ స్టేషన్ పనితీరు పరిశీలన

వరంగల్ టౌన్, ఆగస్టు 26, మేజర్ న్యూస్ సూర్య: చెత్త తరలింపు వాహనాల మరమ్మత్తు లో జాప్యాన్ని ఉపేక్షించేది లేదని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. మంగళవారం బల్దియా హన్మకొండ లో ఏర్పాటు చేసిన వెహికల్ షెడ్ ను కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ తో కలిసి సందర్శించి వాహన షెడ్, ట్రాన్స్ ఫర్ స్టేషన్ పనితీరు ను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ ట్రాన్స్ఫర్ స్టేషన్ పనితీరు వాహనాలు మరమ్మత్తుల పురోగతిని అడిగి తెలుసుకున్న మేయర్ వెహికల్ షెడ్ ప్రాంతంలో గతం లో ఉన్న గుడిసె వాసులకు రెండు పడకల గదులు కేటాయించిన నేపద్యంలో ఖాళీ ఐన అప్రాంతం లో వెంటనే కాంపౌండ్ వాల్ నిర్మించి ఆవరణలో గ్రీనరీ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, షెడ్ లో నల్లరేగడి మట్టి వల్ల బురద అయి వాహనాల రాకపోకలకు ఇబ్బంది గా ఉందని, ఈ ప్రాంతం లో మెటల్ రోడ్ వేయాలని, సులువుగా వాహనాలు



సాగేలా ర్యాంప్ ఏర్పాటు చేయాలని తెలిపారు. వాహనాలు మరమత్తులు చేయడానికి అన్ని రకాల పనిముట్లు అందుబాటు లో ఉంచి, జాప్యాన్ని నివారించి ఎప్పటికపుడు శానిటేషన్ ఇంజనీరింగ్ పనులు సమన్వయంతో పనిచేస్తూ వాహనాల మరమత్తులో ఆలస్యం లేకుండా, చెత్త తరలింపులో జాప్యం జరగకుండా చూడాలని పేర్కొన్నారు. షెడ్ లో పనిచేసే మెకానిక్ లు సిబ్బందికి కనీస మౌలిక సదుపాయాలైన మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని అన్నారు. సి సి కెమెరా లను పరిశీలించిన మేయర్ మరిన్ని సి సి కెమెరాలు ఏర్పాటు చేసి షెడ్ లో భద్రతను మరింత బలోపేతం చేయాలన్నారు. రామ్ పూర్ డంపు సైట్ వద్ద ఇద్దరు పంక్చర్ మెకానిక్ లను ఏర్పాటు చేసి చెత్త తరలింపు వాహనాలు నిలిచిపోకుండా చూడాలన్నారు. వెహికల్ షెడ్ లో నిలిపి ఉన్న వాహనాల నుండి బ్యాటరీలు ఎత్తుకెళుతున్నారని తమ దృష్టికి వచ్చిందని వెంటనే పోలీస్ లకు ఫిర్యాదు చేసి కేసు నమోదు చేసేవిధం గా చూడాలని ఆదేశించారు. బ్యాటరీ లకు లాక్ సిస్టం ఏర్పాటు చేయాలని మేయర్ తెలిపారు. కార్యక్రమం లో సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, సి హెచ్ ఓ రమేష్, ఇంచార్జి ఎస్ ఈ ,సిటీ ప్లానర్ మహేందర్, రవీందర్ రాడేకర్ ,ఈ ఈ లు రవికుమార్, మాధవి లత ,ఏ సి పి ప్రశాంత్ ,డి ఈ శివానంద్ ,సానిటరీ సూపర్ వైజర్ నరేందర్, ఏ ఈ లు సంతోష్ కుమార్, ఫణి తదితరులు పాల్గొన్నారు.





## విద్యార్థులకు వాటర్ బాటిల్స్ పంపిణీ

గీసుగొండ ఆగస్ట్ 26 మేజర్ న్యూస్ (సూర్య): తన కుమారుడి జన్మదినం సందర్భంగా ప్రతి సంవత్సరం సేవా కార్యక్రమాలు చేపట్టడం ఆనవాయి తీగా వస్తుందని బాలుడి తల్లి చైతన్య క్రాంతి తెలిపారు. మంగళవారం బాబు పుట్టినరోజు సందర్భంగా కరీమాబాదులోని బొంబాయి రైస్ మిల్లు కాశీకుంట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నారాయణపురం క్రిషిక్ క్రాంతి తన ఆరవ పుట్టినరోజు వేడుకలను పిల్లల మధ్య జరుపుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాలో చదువుతున్న 200 మంది పిల్లలకు వారు వాటర్ బాటిల్స్ ను అందించి ఇతరులకు ఆదర్శంగా నిలిచారు.ప్రతి ఏటా తమ కుమారుని పుట్టినరోజు వేడుకలు ఏదో ఒక విధంగా మొక్కలు నాటడం, పేదలకు దుస్తులు, ఆహారం, పంపిణీ తదితర సమాజానికి ఉపయోగపడే విధంగా పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం ఆనవాయితీ అని కుమారుడి తల్లి చైతన్య క్రాంతి తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజు వేడుకలను సమాజానికి ఉపయోగపడే విధంగా హరితహారం, పేద పిల్లలకు నోట్బుక్స్ పంపిణీ, ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతిజ్ఞ, ఇలా తదితర సామాజిక అంశాల ద్వారా వేడుకలు జరుపుకోవాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాజ్ కుమార్, విద్యా కమిటీ చైర్మన్ పిట్టల తారలక్ష్మి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు క్రిషిక్క్రాంతి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ముత్యంధార జలపాతం వద్ద తప్పిపోయిన యువకుడు

### సురక్షితంగా కాపాడిన ఫారెస్ట్ శాఖ అధికారులు





వెంకటాపురంనూగూరు, ఆగస్టు26, సూర్య మేజర్ న్యూస్ ములుగు జిల్లా వెంకటాపురం ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని, వీరభద్రవరం, ముత్యంధార జలపాతల పర్యటకుల సందర్శనలను అటవీ శాఖ నిషేధించింది. వీరభద్రారం వద్ద అడవికి వెళ్లే మార్గాలను మూసివేసి ఫారెస్ట్ శాఖ సిబ్బందితో చెక్ పోస్ట్ ఏర్పాటు చేశారు. వరంగల్ నగరానికి చెందిన అబ్రర్ హుస్సేన్ అనే యువకుడు, వీరభద్రవరం నిషేధిత ముత్యంధార జలపాతానికి సోమవారం ఒక్కడే వెళ్లాడు. తిరుగు ప్రయాణంలో కాలుజారి బండలపై పడటంతో స్వల్పంగా గాయపడ్డాడు. అప్పటికే బాగా చీకటి పడటంతో 100 కు సమాచారం అందించాడు. సమాచారం అందుకున్న వెంకటాపురం ఫారెస్ట్ డివిజనల్ అధికారి ధ్వాలియా, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎస్. వంశీకృష్ణ, ఆయా సెక్షన్ ఆఫీసర్లు బీట్ ఆఫీసర్లు సిబ్బందిని అప్రమత్తం చేశారు. తప్పిపోయిన యువకుడు అబ్రర్ హుస్సేన్ ఫోన్ లొకేషన్ ఆధారంగా చీకట్లో అడవిలో సిబ్బందిచిట్ట చివరకు మంగళవారం వేకువజామున తప్పిపోయిన పోయిన యువకుడు సురక్షితంగా వెంకటాపురం ఫారెస్ట్ గెస్ట్ హౌస్ కు తరలించారు. ప్రధమ చికిత్స నిర్వహించి యువకుడి తల్లిదండ్రులకు సమాచారం అందించారు. అటవీ శాఖ నిషేధించిన జలపాతాన్ని సందర్శించి తప్పిపోయిన అబ్రర్ హుస్సేన్ వరంగల్ లో డిగ్రీ పూర్తి చేసి పీజీ చదివేందుకు ప్రిపేర్ అవుతున్నట్లు సమాచారం. 100కు ఇచ్చిన సమాచారంతో పోలీస్ శాఖ, అటవీ శాఖ సంయుక్తంగా అడవిలో గాలించి సురక్షితంగా కాపాడారు ఈ కార్యక్రమంలో. సెక్షన్ ఆఫీసర్లు దేవయ్య, శ్రీనివాస్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు పవన్ హర్ష, పాలెం బీట్ ఆఫీసర్ శేషు, బేస్ క్యాప్ సిబ్బంది, పాల్గొనడం జరిగింది.






# జీవితంలో ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్య సాధనకు ప్రయత్నించాలి

## జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్

కన్నాయిగూడెం, ఆగస్టు 26(మేజర్ న్యూస్ సూర్య): మంగళవారం రోజున కన్నాయిగూడెం మండలంలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల ను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ 8, 9, 10 వ తరగతి విద్యార్థులకు ఒకే తరగతి గతిలో కూర్చబెట్టి విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగారు. అప్పటికే 10 తరగతిలో ఉపాధ్యాయుడు సోషల్ స్టడీస్ బోధిస్తుండడంతో ఆ పాఠానికి సంబంధించిన ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. విద్యార్థులతో పాఠాలు చదివించారు. విద్యార్థుల తల్లిదండ్రుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరయ్యేలా చూడాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత స్థానంలో నిలవాలని సూచించారు. సమస్యలేవైనా వాటిని అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. అనంతరం కలెక్టర్ కన్నాయిగూడెం మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి , ఆరోగ్య కేంద్రంలోని జనరల్ ఇన్ పేషెంట్ వార్డు, ల్యాబ్ టెక్నీషియన్ గదిని పరిశీలించారు.ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వైద్యాధికారులు మరియు వైద్య సిబ్బంది ప్రజలకు 24





గంటలు అందుబాటులో ఉండి, మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఉద్యోగులు నిర్దేశిత, హెడ్- క్వార్టర్లలో ఉండి, ప్రజల అనారోగ్య సమస్యలు, వర్షకాలంలో వచ్చే మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి , సేవలు అందించాలని, జనరల్ ఇన్ పేషెంట్ వార్డులో చికిత్స పొందుతున్న రోగుల వివరాలను అడిగి తెలుసుకుని, వైద్యాధికారి, వైద్య సిబ్బంది అందిస్తున్న సేవల పట్ల ఆరా తీశారు. జనరల్ ఓపి రిజిస్టర్ ను పరిశీలించి, ప్రతిరోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్య సేవల కొరకు ఎంతమంది వస్తున్నారని, జ్వరంతో వచ్చిన ప్రతి వ్యక్తికి మలేరియా డెంగ్యూ ఆర్డిటి పరీక్షలు చేయాలని, వర్షాకాలానికి సరిపడే మలేరియా డెంగ్యూ ఆర్ డిటి కిట్లు మరియు మందులు అందుబాటులో ఉండేటట్లు చూసుకోవాలని, లేని ఎడల జిల్లా కార్యాలయానికి ఇండెంట్ పెట్టి మందులను సమకూర్చుకోవాలని వైద్యాధికారునికి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వెంకట నారాయణ, ఎంపీడీఓ సాజిద బేగం, హెడ్ మాస్టర్ రాజ శేఖర్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ అభినవ్, ఉపాధ్యాయులు నరేష్, కోటయ్య, లక్ష్మయ్య , విద్యార్థులు, ల్యాబ్ టెక్నీషియన్, స్టాఫ్ నర్స్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణేష్ విగ్రహాల పోస్టర్లను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



ములుగు, సూర్యప్రతినిధి ఆగస్టు 26 (మేజర్ న్యూస్): వినాయక చవితి సందర్భంగా వినాయక విగ్రహాల తయారీలో కృత్రిమ రంగులు, రసాయనాల వినియోగం వల్ల జల వనరులు కాలుష్యానికి గురవుచున్నాయని, అందుచే కృత్రిమ రంగులు, రసాయనాలతో చేసిన విగ్రహాలను మానివేసి మట్టితో చేసిన విగ్రహాలను పూజించి చెరువులను కలుషితం కాకుండా కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. మంగళవారం జిల్లా కలెక్టర్ తన ఛాంబర్లో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్. మహేందర్ జితో కలసి వినాయక చవితి పండుగను పురస్కరించుకొని ఈ సంవత్సరం, పర్యావరణం పై అవగహన కల్పించేందుకు, మట్టి గణేష్ విగ్రహాల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణానికి అనుకూలమైన మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకోని పర్యావరణాని కాపాడుకునే బాధ్యత మన అందరిపై ఉందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాలలో భాగాంగ 8 అంగుళాల మట్టి గణపతిలను అందించి పర్యావరణంపై అహగహన కార్యక్రమాలను తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి వారిచే నిర్వహంచడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. చెరువుల్లో మట్టి మేటలని తొలిగించటానికి, చెరువులో స్వచ్ఛత కాపాడటానికి వినాయక చవితి సందర్భంగా ప్రజలు భక్తులు నడుము బిగించాలాని మట్టితో వినాయక విగ్రహాలు తాయారు చేసి భక్తితో చెరువులోకి చేర్చొచ్చని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోరారు. మట్టి విగ్రహాలను పూజించి చెరువులను కలుషితం కాకుండా కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, కాలుష్య నియంత్రణ మండలి ఏఈ ఎం సుభాష్ నాయక్, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలలో విద్యార్థుల సంఖ్య పెరగాలి

### అంగన్వాడీ కేంద్రాలలో చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

### లోప పోషణ కలిగిన పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఆగస్టు 26 మేజర్ న్యూస్ సూర్య: అంగన్వాడీ కేంద్రాలలో మౌలిక వసతుల కల్పనకు చేపట్టిన అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫ రెన్స్ హాల్ లో జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల పురోగతి, ప్రస్తుత స్థితిగతులపై మహిళా శిశు సంక్షేమ, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంగన్వాడీ కేంద్రాలలో చేపట్టిన తాగునీరు, విద్యుత్, టాయిలెట్స్, తదితర పనుల గురించిన వివరాలను పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలలో మౌలిక వసతుల కల్పనకు పనులు మంజూరై ఇంకా మొదలు పెట్టని కేంద్రాలలో వెంటనే పనులు ప్రారంభించాలన్నారు. ఈజీఎస్ పథకం కింద కొత్త భవనాల నిర్మాణాలు మొదలుపెట్టని చోట్ల వెంటనే పనులు మొదలు పెట్టాలన్నారు. వరద నష్టం కారణంగా అంగన్వాడి కేంద్రాల భవన మరమ్మత్తు పనులు మంజూరైన కేంద్రాలలో పనులను త్వరగా పూర్తి





చేయాలని తెలిపారు. అనంతరం మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి జయంతి, సీడీపీవోలు, అంగన్వాడీ సూపర్ వైజర్లతో అంగన్వాడీ కేంద్రాల్లో ఉన్న విద్యార్థులు, ఆయా సెక్టార్ల పరిధిలో ప్రయివేట్ పాఠశాలల్లో ప్రీ స్కూల్ చదువుతున్న విద్యార్థులు, అంగన్వాడీ కేంద్రాల పరిధిలో ఉండే చిన్నారులకు ఆరోగ్య సమస్యలు ఉన్న చిన్నారులు బరువు పెరగడానికి ఎలాంటి సదుపాయాలను కల్పిస్తున్నారు, తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలకు సంబంధించిన మూడు నెలల పూర్తి సమాచారంపై నివేదికను అందించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో అందిస్తున్న సేవల రికార్డుల నిర్వహణ సరిగ్గా నిర్వహించాలన్నారు. కమ్యూనిటీ బేస్డ్ ఈవెంట్స్ నిర్వహించాలన్నారు. ఈసీసీఈ విధానంలో సిలబస్, టైం టేబుల్ ను అంగన్వాడీ టీచర్లు తప్పనిసరిగా పాటించాలన్నారు. ప్రతినెల సామ్, మామ్ పరీక్షలు నిర్వహించాలన్నారు. బాలింతలకు ఆరు నెలల వరకు ఐరన్ పోలిక్ మాత్రాలను అంగన్వాడీ కేంద్రాల ద్వారా తప్పనిసరిగా అందించాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలని, అంగన్వాడి కేంద్రాల పనితీరును తెలియజేసే విధంగా గ్రేడింగ్ ఇవ్వాలన్నారు. లోప పోషణ కలిగిన పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పేర్కొన్నారు. పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్స్ తో వైద్య సేవలను అందించాలన్నారు. అంగన్వాడీ టీచర్ల ద్వారా ప్రీ స్కూల్ చిన్నారుల అభివృద్ధి పరిశీలన చేయాలని తెలియజేశారు. సమావేశంలో సిడిపిఓలు విశ్వజా, స్వాతి, స్వరూప, పోషన్ అభియాన్ అధికారులు, సిబ్బంది, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

# విద్యా వ్యవస్థను మరింత పటిష్ట పరచాలి

**ప్రతి పాఠశాలలో గ్రంథాలయ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి**

**స్టూడెంట్ డైరీ నిర్వహించాలి**

**కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించాలి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**

జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, ఆగస్టు 26, మేజర్ న్యూస్ సూర్య: విద్యా వ్యవస్థను మరింత పటిష్ట పరచాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ హాల్లో విద్యా వ్యవస్థ పటిష్టతకు చేపడుతున్న ప్రత్యేక చర్యల్లో ఉపాధ్యాయులందరూ భాగస్వాములు అయ్యేవిధంగా తీసుకుంటున్న చర్యలపై అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ని అన్ని రంగాల్లో రాణించే విధంగా పోటీ ప్రపంచంలో నైపుణ్యం లో మెరుగు పరుస్తూ పరుగు పెట్టించాలన్నారు.సమాజంలో బాధ్యత గల పౌరుడిగా వ్యక్తిత్వం రూపొందించుకుంటు, వినయ విధేయలతో సేవా గుణం అలవర్చుకుంటు విద్యతో పాటు క్రీడలు లో పాల్గొనేలా చేయాలన్నారు. ప్రతి విద్యార్థి విజేత గా నిలవాలన్నారు. దిక్సూచి క్రింద 8 అంశాలని ప్రణాళికా బద్దంగా చేపట్టి విద్యార్థి వికాసానికి దోహదపడాలని తెలిపారు. సమాజంలో బాధ్యత గల పౌరులుగా భవిష్యత్ లో ఉన్నత స్థాయిలో ఉండే విధంగా తీర్చిదిద్దాలన్నారు.





ప్రతి విద్యార్థికిఏది మంచో ఏది చెడో తెలియాలని, ఎదుటి వారితో అవగాహనతో మాట్లాడేలా కృషి చేయాలన్నారు.సమాజంలో మహిళలు, వృద్ధులు, పేద ప్రజలతో ఎలా మెలగాలో నేర్పించాలని పేర్కొన్నారు. అభివృద్ధి కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలని, బాధ్యతలు అప్పగిస్తూ ఏపనైనా అవలీలగా చేసేలా ఉత్తమ విద్యార్థులుగా మలచాలన్నారు. ప్రతి విద్యార్థి చైతన్య దీప్తి కావాలన్నారు. ఆత్మవిశ్వాసం తో ముందుకు సాగే విధంగా ఆత్మ ధైర్యం నింపాలని తెలిపారు.క్రీడలపై ఆసక్తి కల్పించాలని, మహనీయుల గాథలు వివరిస్తూ, నిరంతర కార్యకలాపాల కు కార్యాచరణ రూపొందించుకోవలన్నారు. లీడర్ షిప్ ఇవ్వాలని, నాయకత్వం చేపట్టే విధంగా ప్రోత్సహించాలన్నారు.డాక్టర్, లాయర్, కలెక్టర్, పోలీస్, శాస్త్ర వేత్తలు, ఇంజనీరు లుగా అవ్వాలంటే ఏమి చదవాలో, ఎలా ఉండాలో ఆయా వృత్తులలో రాణించిన వారి గాథలను తెలియజేస్తూ, విద్యార్థులు ఆయా రూపంలో ఫోటో తీయించి ఎదురుగా ఏర్పాటు చేస్తే నిరంతరం గుర్తుకు వచ్చి పట్టుదల పెరుగుతుందన్నారు.ట్రాఫిక్ రూల్స్, సైబర్ క్రైమ్ వంటివి తెలియజేస్తూ జాగ్రత్తలు తీసుకునే విధంగా చైతన్య పరచాలన్నారు.అంతకు ముందు జిల్లాను ఎన్ ఏ ఎస్ లో దేశంలోనే తెలంగాణలో ప్రప్రథమంగా నిలపడంలో కృషిచేసిన ప్రధానోపాధ్యాయులు ప్రశంస పత్రాలు అందించి అభినందించారు. సమావేశంలో విద్యా శాఖ అధికారులు చంద్ర భాను, రవికుమార్, సత్యమూర్తి, శ్రీనివాస్, గౌసియా బేగం, రామరాజు, నాగరాజు ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు రోల్ మోడల్‌గా ఉండాలి

**జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్**

**అలరించిన జిల్లా స్థాయి టీఎల్ఎం మేళా**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్ట్.26, మేజర్ న్యూస్ (సూర్య): ఉపాధ్యాయుల వృత్తి ఎంతో పవిత్రమైందని, వారంతా విద్యార్థులకు, సమాజానికి రోల్ మోడల్గా ఉండాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లా కేంద్రంలోని అనంతారం మోడల్ స్కూల్ లో నిర్వహించిన జిల్లా స్థాయి టీచింగ్-లెర్నింగ్ మెటీరియల్ ను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాలను సందర్శించి, జిల్లాలోని వివిధ పాటశాలల ఉపాధ్యాయులు తయారు చేసిన టీచింగ్-లెర్నింగ్ మెటీరియల్ ను పరిశీలించారు. ఈటీఎల్ఎం మేళా లో 18 మండలాల నుండి తెలుగు ఇంగ్లీష్ గణితం ఈవీఎస్ లో దాదాపు 180 ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎగ్జిబిట్లను పరిశీలించి మాట్లాడుతూ విద్యార్థులు నేర్చుకోవడానికి సహాయపడేలా ఉపాధ్యాయులు రూపొందించిన ఈ మెటీరియల్ను పాఠశాలలో బోధన నాణ్యతను, ఉపాధ్యాయులు విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా బోధనా పద్ధతులను ఎలా ఉపయోగిస్తున్నారో పరిశీలించారు. జిల్లాస్థాయిలో పాల్గొన్న ఎగ్జిబిట్లలో ఉత్తమమైన 8 టిఎల్ఎం లను రాష్ట్రస్థాయికి ఎంపిక



చేయడం జరిగింది.అనంతరం పాటశాలలోని చుట్టూ పరిసరాలను పరిశీలించి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. కలెక్టర్ విద్యార్థులతో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాధించే వరకు చదవాలన్నారు. ఈ సందర్శనలో జిల్లా విద్యాధికారి డా.రవీందర్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, ఏ ఎం ఓ ఆజాద్, ఉపాద్యాయులు తదితరులు పాల్గొన్నారు.







# మట్టి గణపతులను పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందాం

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



వరంగల్, ఆగస్టు 26, మేజర్ న్యూస్ సూర్య: ఈ నెల 27వ తేదీన వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మట్టి గణపతులను పూజించి పర్యావరణాన్ని కాపాడుకుందామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో రెండు వేల మట్టి వినాయక విగ్రహాలను కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మట్టి వినాయకులను పూజించాలని, నీటి కాలుష్యాన్ని నియంత్రించాలని తెలిపారు. పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, వివిధ రసాయనాలతో కూడిన రంగులు ఉపయోగించి తయారు చేసే గణపతి విగ్రహాల కారణంగా పర్యావరణ సమతుల్యం దెబ్బతింటుందని అన్నారు. నిమజ్జనం తర్వాత ఎక్కువ కాలం నీటిలో కరగకుండా ఉండటం వలన నీటి కాలుష్యంతో జలచరాలకు హాని కలుగుతుందని తెలిపారు. మట్టి వినాయకులను పూజించడం వల్ల పర్యావరణాన్ని పరిరక్షించడంతో పాటు సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ సునీత, ఏవో విశ్వ ప్రసాద్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు ప్రచారం చేయవొద్దు:డిఏవో



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 26, మేజర్ న్యూస్ (సూర్య): కొంతమంది దురుద్దేశ పూర్వకంగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ పై వివిధ సామాజిక మాధ్యమా లలో తప్పుడు ప్రచారం చేస్తున్న వార్త పూర్తిగా అవాస్తవమని, మరియు నిరాధారమైనవని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఉదయం నుండి వివిధ సామాజిక మాధ్యమాలలో తొక్కిసలాటలో గాయపడిన వృద్ధ రైతు అజ్మీర లక్య సంఘటనపై తెలంగాణ మానవ హక్కుల కమిషన్ సీరియస్ అని, కలెక్టర్ పై కేసు నమోదు అని, సదరు రైతు గాయపడ్డాడని, కమిషన్ కేసు నమోదు చేసి కలెక్టర్ సీరియస్ గా ఉందని తప్పుడు ప్రచారం వైరల్ అవుతుందన్నారు. రైతు యూరియా తీసుకునే క్రమంలో ఎలాంటి తొక్కిసలాటలు గాని ఏమి జరగలేదు, సదరు రైతుకు ఇదివరకే అనారోగ్యంతో ఉన్నందున తనకు తానుగా తులి కింద పడిపోవడం జరిగిందన్నారు.అందుకు సంబంధిత యూరియా పంపిణీ కేంద్రం నిర్వాహకులు సీసీ కెమెరా వీడియో క్లిప్పింగ్స్ రైతుకు సంబంధించి నివేదికలు సమర్పించినట్లు తెలిపారు.





# యూరియా అమ్మకాలు సజావుగా నిర్వహించాలి

**జిల్లాలో సాగుకు సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయి**

**మధ్యాహ్న భోజనం తయారీ బాగుండాలి**

**పదవ తరగతి లో ప్రత్యేక దృష్టి పెట్టాలి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



తరిగొప్పుల, ఆగస్టు 26, మేజర్ న్యూస్ సూర్య: జిల్లా లో సాగుకు సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని అమ్మకాలు పూర్తి అయ్యేంత వరకు ఫర్టిలైజర్ షాప్ యజమానులు సరిపడా సిబ్బంది ని పెట్టుకొని రైతులకు ఇబ్బంది కలిగించ వద్దని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం తరిగొప్పుల మండలం లో కలెక్టర్ విస్తృత తనిఖీ లు, పరిశీలనల నిర్వహించారు. ముందుగా ఆగ్రోస్ సేవ కేంద్రాన్ని, పలు ఫర్టిలైజర్ షాప్ లను కలెక్టర్ సందర్శించి స్టాక్ రిజిస్టర్ లను పరిశీలించి, ఎంత మందికి ఎన్ని బస్తాలు అమ్మారు అని ఆయా రైతులకు ఎన్ని ఎకరాలు



ఉన్నాయి తదితర వివరాలను చెక్ చేసారు. ఎక్కువ క్రౌడ్ కాకుండా షాప్ యజమానులు సరిపడా సిబ్బంది ని పెట్టుకొని, యూరియా అమ్మకాలు త్వరగా అయ్యేలా చూసుకోవాలన్నారు.రైతులను ఎక్కువసేపు వెయిటింగ్ చేపించ కూడదన్నారు.అనంతరం కేజీబీవీ కి వెళ్లి మధ్యాహ్న భోజన తయారీకి వాడుతున్న వంట సరుకులను, పప్పు ధాన్యాలను, కూరగాయలను పరిశీలించి వంట కు వాడే ప్రతీ వస్తువు తాజా గా ఉండాలన్నారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల దగ్గరికి వెళ్లి లబ్ధిదారులతో మాట్లాడి ఇసుక, మొరం సమస్య లు ఏమైనా ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. తహసీల్దార్, ఎంపీడీఓ లు ఎప్పటికప్పుడు సమావేశాలు పెట్టుకొని ఇసుక, మొరం, కంకర ఇతరత్ర సామాగ్రి నిర్ణిత ధర లకే లబ్ధిదారులకు చేరేలా తగు ఆదేశాలు ఇవ్వాలన్నారు. జడ్పీ హై స్కూల్ కి వెళ్లి ఉపాధ్యాయుల హాజరు ను పరిశీలించి పదవ తరగతి విద్యార్థుల తో మాట్లాడి చదువు ఎలా సాగుతుంది అని, ఉదయం ఎన్ని గంటలకు నిద్ర లేస్తున్నారు, కష్టం గా ఉన్న సబ్జెక్ట్ లు చదువుతున్నారా లేదా అని అడిగి పదవ తరగతి పరీక్ష లు చాలా ముఖ్యమని మంచి మార్కులు తెచ్చుకోవాలని సూచించారు . పరీక్ష లు పూర్తి అయ్యేవరకు ప్రతీ రోజూ సమయం వృధా కాకుండా ప్రాక్టీస్ చేయాలన్నారు.కార్యక్రమం లో వ్యవసాయ, విద్య శాఖ అధికారులు పాల్గొన్నారు

# న్యాయవాదిపై దాడి పట్ల బార్ ఖండన

**-రక్షణ చట్టం తక్షణం తేవాలని డిమాండ్**




వరంగల్ లీగల్: ఆగస్టు 26: మేజర్ న్యూస్ (సూర్య) హైదరాబాదు కూకట్పల్లి బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యుడు,న్యాయవాది తన్నీరు శ్రీకాంత్ పై సోమవారం జరిగిన దాడి పట్ల వరంగల్ జిల్లా బార్ అసోసియే షన్ న్యాయవాదులు తీవ్రంగా ఖండిస్తూ, నల్ల రిబ్బన్లు ధరించి మంగళ వారం తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.న్యాయవాదిపై దాడి న్యాయవ్యవస్థ గౌరవాన్ని, కోర్టుల అధికారం పట్ల చేసిన దారుణమైన సవాలుగా భావిస్తున్నామని,న్యాయవాదుల పట్ల వృత్తిపరమైన దాడులుగా అభివర్ణిస్తూ నిందితులపై తక్షణం కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికైనా బార్ కౌన్సిల్ సహకారంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే జోక్యం చేసుకొని న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తక్షణం తీసుకువచ్చి అమలు పరిచే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వలుస సుధీర్, దండా పంతుల రమాకాంత్, ఉపాధ్యక్షులు మైదం జయపాల్, సంయుక్త కార్యదర్శి ముసిపట్ల శ్రీధర్ గౌడ్, మహిళా సంయుక్త కార్యదర్శి రేవూరి శశిరేఖ, లైబ్రరీ కార్యదర్శి గుండా కిశోర్ కుమార్,కార్యవర్గ సభ్యులు ఇజ్జగిరి సురేష్, కలకోట్ల నిర్మలా జ్యోతి, మర్రి రాజు, జాటోత్ రవి, మడిపెల్లి మహేందర్, తోట అరుణ పలువురు సీనియర్, జూనియర్, మహిళ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు. కాగా న్యాయవాది శ్రీకాంత్ కోర్టు వారంటును అమలు చేస్తున్న క్రమంలో జరిగిన దాడిలో తీవ్రంగా గాయపడిన విషయం విదితమే.

# గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు తీసుకోవాలి




**వర్షసూచనల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**పెండింగ్ కేసుల పరిష్కారం పట్ల పోలీస్అధికారులు చొరువ చూపాలి**

**జిల్లా ఎస్పీ సుధీర్ రాం నాథ్ కేకన్**



మహబూబాబాద్ ఆగస్టు 26 మేజర్ న్యూస్ (సూర్య): గణేష్ ఉత్సవాలను జిల్లా లో ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకునేలా తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ పోలీస్ అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా కేంద్రం లోని సమావేశ హాల్ లో జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అందులో భాగంగా గత నెలలో జిల్లా లో పోలీస్ స్టేషన్ ల వారీగా నమోదు అయిన కేసుల వివరాలు, ఆయా కేసులలో అధికారులు సాధించిన పురోగతి నీ పరిశీలించారు.నేర సమీక్ష లో భాగంగా రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవా లను పురస్కరించుకుని, జిల్లాలో శాంతిభద్రతల పర్యవేక్షణపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసు కోవాలని అధికారులను ఆదేశించారు.విగ్రహాల ప్రతిష్ఠాపన నుండి నిమజ్జనం వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని, అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. నిమజ్జనం జరిగే ప్రాంతాలను ముందుగానే గుర్తించి, భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించాలని తెలిపారు. ఉత్సవ కమిటీలతో సమన్వయం చేసుకుంటూ, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.అనంతరం పెండింగ్ కేసులపై సమీక్ష నిర్వహించి, వాటికి గల కారణాలను తెలుసుకుని త్వరగా పూర్తి చేయాలని అన్నారు.గంజాయి రవాణా, పి.డి.ఎస్. బియ్యం అక్రమ రవాణా, పేకాట స్థావరాలను గుర్తించి వాటిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. గంజాయి, ఇతర మాదక ద్రవ్యా ల నిర్మూలనలో భాగంగా స్థానిక పాఠశాలలు, కళాశాలల్లో యాంటీ డ్రగ్ కమిటీలను ఏర్పాటు చేసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.గ్రామలలో చిన్న చిన్న గొడవలు అయినప్పుడు వెంటనే తగు చర్యలు తీసుకోవడం ద్వారా వాటి పలితంగా జరిగే పెద్ద నేరాలను జరుగకుండా ఆపగలగవచ్చు అని అన్నారు. పోలీస్ స్టేషన్ ల పరిధిలో బీట్ సిస్టం ను మరింత మెరుగుపరచాలని, లాక్ వేయబడిన ఇండ్లను ముందు గా గుర్తించి నైట్ బీట్ లో అలాంటి ఇండ్ల పై దృష్టి పెట్టి ప్రాపర్టీ నేరాలు జరుగకుండా చూడాలని అన్నారు. నమోదు అయినా కేసులలో అరెస్ట్ పెండింగ్ లేకుండా చూడాలని అన్నారు. షీ టీం ద్వారా ఈవ్ టిజింగ్ వంటివి జరుగకుండా అరికట్టాలని అన్నారు.సైబర్ నేరాల సంఖ్య పెరుగుతున్నందున ప్రజల్లో వాటిపై మరింత అవగాహన పెంచాలని,సైబర్ వారియర్స్ కు రోజు తగిన సూచనలు ఇస్తూ సైబర్ బాధితులకు హోల్ చేసిన అమౌంట్ రిఫండ్ అయ్యేలా చూడాలని అన్నారు. ఆయా కేసులలో పెండింగ్ వారెంట్లను అమలు చేయాలని సూచించారు.రోడ్డు ప్రమాదాలపై చర్చించి, తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాలను బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో డి. ఎస్పీ లు తిరుపతి రావు, క్రిష్ణ కిషోర్ , శ్రీనివాస్, ఎస్పి ఇన్స్పెక్టర్ చంద్రమౌళి, డి సి ఆర్ బి సీఐ, ఇతర సీఐ లు, జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ ల ఎస్సై లు, ఐటీ, డీసీ ఆర్బీ విభాగాల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

## పాలకుర్తి నియోజకవర్గ శాసనసభ్యురాలు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి

తొర్రూర్ ఆగస్టు 26 మేజర్ న్యూస్ (సూర్య) : గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మంగళవారం తొర్రూర్ పట్టణ కేంద్రంలో అన్నారం రోడ్డు చౌరస్తాలో మట్టి వినాయక విగ్రహాల పంపకం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాలకుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు మామిడాల యశస్విని ఝాన్సీ రెడ్డి పాల్గొని ఆమె చేతుల మీదుగా మట్టి వినాయక విగ్రహాల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మట్టి వినాయక విగ్రహాల ను ప్రతి ఒక్కరు ఏర్పాటు చేసుకోవాలని దీని మూలంగా పర్యావరణ పరిరక్షణకు ఈ మట్టి వినాయకులు దోహదపడతాయని ఆమె అన్నారు. ఇలాంటి విగ్రహాలు చెరువుల్లో నిమజ్జనం చేయడం మూలంగా నీరు ఎలాంటి కలుషితం కాకుండా పర్యావరణానికి ఎలాంటి నష్టం వాటిల్లకుండా ఉంటుందని ఆమె ఈ సందర్భంగా






గుర్తు చేశారు. ఈ నవరాత్రి ఉత్సవాల్లో ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ఆమె సూచించారు. ఈ పండుగలు అనేవి మన యొక్క సాంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబిస్తాయని ఆమె పేర్కొన్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రతి ఇంట ఆనందాన్ని సుఖ సంతోషాలను ఆయురారోగ్యాలను ప్రసాదించాలని ఆమె ఆకాంక్షించారు. పండుగలు అనేది, అందరికీ ఆనందాన్ని అందించాలి కానీ, శాంతిభద్రతలకు విఘాతం కలిగించకూడదని ఆమె తెలిపారు. గణపతి నవరాత్రి ఉత్సవాలు దేశంలో ఉన్న అన్ని మతాలకు అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బంది కలవకుండా మతసామరస్యమైన విధంగా జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పంతం సురేందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముఖ్య కార్యకర్తలు, వినాయక విగ్రహ ఆరాధకులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా వినాయక చతుర్థి జరుపుకోవాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఆగస్టు 26 మేజర్ న్యూస్: ప్రజలు భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా వినాయక చతుర్థి జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ప్రజలకు మంగళవారం శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి పండుగను శాంతి, సమన్వయ వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ప్రతిష్ఠించిన విగ్రహాల వద్ద భక్తులు పెద్ద సంఖ్యలో వస్తుంటారని జిల్లా యంత్రాంగం అన్ని పకడ్బందీ పర్యవేక్షణ చేయాలని సూచించారు. విగ్రహాల ప్రతిష్ఠాపన నుండి నిమజ్జనాల వరకు ఎటువంటి అంతరాయం కలగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని, నిర్దేశించిన ప్రాంతాల్లోనే నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించాల్సిందిగా భక్తులకు సూచించారు. ప్రజలందరూ యంత్రాంగం సలహాలు, సూచనలు పాటిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా వినాయక చవితి పండుగను, నవరాత్రులను దిగ్విజయంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా విగ్రహాలు ప్రతిష్ఠ లో విద్యుత్ ప్రమాదాలు వాటిల్లకుండా రక్షణ చర్యలు పాటించాలన్నారు. వర్షం వల్ల విద్యుత్తు ప్రమాదా లు వాటిల్లే అవకాశం ఉందని, ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

# వసతి గృహాల బాట పట్టిన అధికారులు

### విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం

### వసతి గృహాల సందర్శనలో

### డిఎస్పి, సిఐ, ఎస్ఐ లు క్లస్టర్ అధికారులు

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వెల్లడి

భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఆగస్టు 26 మేజర్ న్యూస్: విద్యార్థులకు మన ధైర్యం కల్పించి చదువుపై ఆసక్తి కలిగించేలా చేపట్టిన చర్యల్లో భాగంగా అధికారులు వసతి గృహాల బాట పట్టారని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. విద్యార్థులు ఆరోగ్యవంతంగా, ఉత్సాహభరితంగా, విద్యలో సృజనాత్మకంగా ముందుకు సాగేందుకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు వసతి గృహాల విద్యార్థుల సంక్షేమం, సౌకర్యాల కల్పన పట్ల ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు.సోమవారం నుండి ప్రత్యేక అధికారులు, పోలీస్, క్లస్టర్ అధికారులు వసతి గృహాలను తనిఖీ చేస్తూ వసతి గృహల్లో మెనూ అమలు, సౌకర్యాలను పరిశీలిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక, పోలీస్ అధికారులు విద్యార్థులతో కలిసి అల్పాహారం, మధ్యాహ్న భోజనం చేస్తూ విద్యార్థుల సమస్యలు, ఇబ్బందులను అడిగి తెలుసుకుంటున్నారని తెలిపారు.విద్యార్థులు ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా నిర్భయంగా అధికారులకు తెలియజేయాలని సూచించారు. మీ సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. విద్యార్థులలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించి, వారి విద్యాభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తామని అన్నారు.



ఉపాధ్యాయులు, వార్డెన్లు విద్యార్థులతో స్నేహితుల వలే ఉండాలని, వారిపై కాఠిన్యం చూపిస్తే కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా అవసరమైతే పోలీస్ కేసులు నమోదుతో పాటు శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పేద విద్యార్థుల సంక్షేమానికి ఎల్లప్పుడూ కట్టుబడి ఉన్నామని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ దీన్ని గమనించి, బాధ్యతతో విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. పిల్లలను మన పిల్లల వలే చూడాలని వారు ఏదేని సమస్య ఎదుర్కొంటున్నా సఖ్యతతో పరిష్కరించాలని అపుడే విద్యార్థులు ఎలాంటి భయం లేకుండా చక్కగా చదువుకోవడానికి ప్రశాంత వాతావరణం కల్పించినట్లు అవుతుందని తెలిపారు. సోమవారం సందర్శనలో భూపాలపల్లి డిఎస్పి అవిరినేని సంపత్ రావు భూపాలపల్లి సీఐ దొమ్మాటి నరేష్ కుమార్ గౌడ్ ఇతర మండలాల ఎస్ఐలు క్లస్టర్ అధికారులు ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.





### సిఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్



గోవిందరావుపేట, ఆగస్టు 26 (మేజర్ న్యూస్ సూర్య) : ముఖ్యమంత్రి సహాయ నిధితో ఎన్నో లక్షల మందికి లబ్ధి చేకూరుతుందని కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ అన్నారు. గోవిందరావుపేట మండల చల్వాయి, గోవిందరావుపేట, పసర, బుస్సాపూర్, గాంధీనగర్, లక్నవరం గ్రామాల్లో అనారోగ్యంతో బాధపడుతూ శస్త్ర చికిత్స తీసుకున్న వారికి మందుల ఖర్చుల నిమిత్తం వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్కులు రాగా మంగళవారం గోవిందరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు పైడాకుల అశోక్ ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశారు. బుస్సాపూర్ గ్రామానికి చెందిన బేబీ సయ్యద్ షఫీ ఫాతిమా 1,75,000 రూపాయల చెక్కును, చల్వాయి గ్రామానికి చెందిన ఇల్లందుల స్వరూప 37,500 రూపాయలు, పైడాకుల ఉమ వేల 30రూపాయలు, బత్తిని భీష్మ 35 వేలరూపాయలు, గాంధీనగర్ గ్రామానికి చెందిన మాలోత్ రిషి 19,500/ రూపాయలు, గోవిందరావుపేట కు చెందిన యాస రామచంద్రారెడ్డి 30 వేల రూపాయల చెక్కును, మిడిదొడ్డి రమాదేవి 12,500 రూపాయలు, నిడుమోలు రామయ్య 25,000 రూపాయలు, లక్నవరం గ్రామం, పంజాల మంజుల 1,00,000 రూపాయలు, పసర గ్రామంతో పాటుగా మొత్తం తొమ్మిది మంది లబ్ధిదారులకు 4,64,500 రూపాయల చెక్కులను చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖా జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎస్.సి.సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు మద్దాలి నాగమణి, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, మండల ప్రధాన కార్యదర్శి తేళ్ల హరిప్రసాద్ తో పాటుగా గోవిందరావుపేట మండల రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యూత్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు అందరూ పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలి



**పేషంట్ల సౌకర్యార్థం ఆసుపత్రిలో వెంటనే టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయాలి**

**అప్పటివరకు కలెక్టరేట్ టోల్ ఫ్రీ నంబర్ 1800 425 3424 కు సంప్రందించవచ్చు**

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**ఎంజిఎం ఆస్పత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్**





వరంగల్, అక్టోబర్ 26, మేజర్ న్యూస్ సూర్య: ఎంజీఎం ఆసుపత్రి కి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని వైద్యులను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎంజీఎం ప్రభుత్వ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనఖీ చేశారు. ఆసుపత్రిలోని ఓ పి, జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, జనరల్ సర్జరీ, సైక్రియాటిక్, ఇంటెన్సివ్ కేర్ సర్జికల్ యూనిట్, ఎమర్జెన్సీ క్యాజువాలిటీ తదితర విభాగాలను కలెక్టర్ స్వయంగా పరిశీలించి ఆయా వార్డుల్లో అందుతున్న వైద్య సేవల వివరాలను రోగులను అడిగి తెలుసుకున్నారు. ఏ ఇబ్బందితో ఆసుపత్రికి వచ్చారు, డాక ్టర్లు చూశారా, మందులు ఇచ్చారా, పరీక్షలు చేస్తున్నారా, నర్సులు, సిబ్బంది సేవలపై రోగులను అడిగి కలెక్టర్ ఆరా తీశారు. ఓపి సేవలు, ఆన్లైన్ రిజిస్ట్రేషన్ లను పరిశీలించారు. సీజనల్ వ్యాధుల దృష్ట్యా ఎక్కువ మంది రోగులు వస్తున్నందున దానికనుగుణంగా త్వరితంగా సేవలు అందేలా చూడాలన్నారు. ఆసుపత్రిలో పేషెంట్లకు శుభ్రమైన తాగునీరు అందిస్తున్నా రా అని తెలుసుకున్నారు. ఆసుపత్రులు అవసరమయ్యే మందులు ఇతర సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉంచాలన్నారు.పారిశుద్ధ్యం అంశంలో ఎటువంటి లోటుపాట్లు ఉండటానికి వీలు లేదని, అత్యంత ప్రాధాన్యత అంశంగా పరిగణించాలని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ ఆసుపత్రి ఫార్మసీ స్టోర్ లో అన్ని రకాల డ్రగ్స్ ( మందులు) అందుబాటులో ఉండాలని, వైద్య శాఖ ఉన్నతాధికారులతో ఎప్పటికప్పుడు ఫాలో అప్ అవుతూ ఆసుపత్రిలో మందుల స్టాక్ వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా హెల్పింగ్ హ్యాండ్ సంస్థ ద్వారా ఏర్పాటుచేసిన సహాయ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. రోగుల సౌకర్యార్థం ఫార్మసి వద్ద అదనంగా ఏర్పాటు చేసిన ల్యాబ్ ను కలెక్టర్ పరిశీలించారు.అనంతరం ఆసుపత్రిలోని జనరల్ మెడిసిన్ విభాగ డాక్టర్లు అధికారులతో జరిగిన సమావేశంలో కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ౼ పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎం జి ఎం పై ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. పేషంట్ల సౌకర్యార్థం ఆసుపత్రిలో వెంటనే టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేసి అన్ని విభాగాల వార్డ్ ల వద్ద ప్రదర్శించాలని అన్నారు. అప్పటి వరకు కలెక్టరేట్ టోల్ ఫ్రీ నంబర్ 1800 425 3424 కు సంప్రందించి వైద్యానికి చికిత్సకు సంబంధించిన ఫిర్యాదులు చేయవచ్చని కలెక్టర్ తెలిపారు. డాక్టర్లు, సిబ్బంది అందరూ ఎఫ్ ఆర్ సి ద్వారానే హాజరు ఖచ్చితంగా వేయాలని అన్నారు. సమయపాలన పాటిస్తూ రోగులకు మానవతా దృక్పథంతో, అంకితభావంతో వైద్య సేవలు అందించాలని సూచించారు.విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజల ఆరోగ్య పరీరక్షనే దేయంగా సమష్టిగా పనిచేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. డెంగ్యూ, సీజనల్, ఇతర వ్యాధుల పట్ల అప్రమత్తమై పేషెంట్లకు ఇబ్బంది కలగకుండా త్వరితగతిన సేవలు అందించాలని సూచించారు. ఓ పి లో ఎక్కువమంది పేషంట్లు వస్తున్నందున వారిని త్వరితంగా వైద్య సేవలు అందించేందుకు వైద్యుల సంఖ్య పెంచడం లేదా షిఫ్టుల వారిగా డాక్టర్లను ఏర్పాటు చేయాలని పర్యవేక్షకులకు సూచించారు. ప్రతిరోజు ఆసుపత్రిలోని అన్ని విభాగాల వైద్య సేవల నివేదిక విధిగా పంపాలని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రి లో అన్ని విభాగాల వద్ద ఏర్పాటుచేసిన 20 ఫిర్యాదుల పెట్టెలలో పేషేంట్లు వేసిన ఫిర్యాదులను డాక్టర్ల సమక్షంలో తెరచి ఆయా సమస్యలు లేకుండా చూడాలని, డబ్బులు అడిగిన సెక్యూరిటి గార్డు పై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని, నర్సుల సేవలపై వచ్చిన ఫిర్యాదులను హెడ్ నర్స్ చే చదివించి సంబంధిత వారిపై తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పార్కింగ్ జోన్ కు కూడా ప్రతిపాదించాలన్నారు.కార్యక్రమంలో ఎంజీఎం పర్యవేక్షకులు డాక్టర్ కిషోర్, డిప్యూటీ మెడికల్ సూపర్డెంట్లు డాక్టర్ రామ్ కుమార్ రెడ్డి, డాక్టర్ మురళి, ఆర్ ఎం ఓ లు అశ్విన్ కుమార్, శశి కుమార్, వసంత్, అన్ని విభాగాల హెచ్ ఓ డి లు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.



## అర్హులకు సరైన సమయంలో సులువుగా పెన్షన్స్

**బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లకు పింఛన్ కిట్ల పంపిణి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, ఆగస్టు 26, మేజర్ న్యూస్ సూర్య: అర్హులైన వారికి పింఛన్ల పంపిణీ మరింత మెరుగ్గా జరిగేందుకు జిల్లాలోని బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లకు కొత్త మొబైల్ ఫోన్లు, ఫింగర్ ప్రింట్ డివైస్లు ఇతర సాంకేతిక పరికరాలు కిట్లను మంగళవారం కలెక్టరేట్లో కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొత్తం సెట్లు 167 జిల్లాకు మంజూరయ్యాయని ఆధునిక పరికరాల ద్వారా ఫేస్ రికగ్నైజేషన్ సులువుగా జరుగుతుందన్నారు.లేదంటే మంత్ర డివైస్ ద్వారా గాని ఫింగర్ ప్రింట్ డివైస్ ద్వారా గాని ఫించను పంపిణీ చేయవచ్చన్నారు.అతి తక్కువ సమయంలో ఈ పరికరాలతో ఎక్కువ మందికి పింఛన్లు పంపించడానికి అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమం లో డి ఆర్ డి ఓ వసంత , ఏపీ డి నూరోద్దీన్ , డీపీఎం పెన్షన్స్ సతీష్ , గిరి బాబు, ఆన్లైన్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ , పోస్టల్ డిపార్ట్మెంట్ కృష్ణ , నవీన్ ,భాస్కర్ , బ్రాంచ్ పోస్ట్ మాస్టర్స్ పాల్గొన్నారు.

## భూభారతి దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**శాయంపేట తహసీల్దార్ కార్యాలయంలో భూభారతి దరఖాస్తుల పరిష్కార ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్**



శాయంపేట, ఆగస్టు 26, మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని వివిధ గ్రామాలలో భూ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన భూభారతి దరఖాస్తులను వేగవంతంగా పరిష్కార చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మంగళవారం శాయంపేట మండల తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా భూభారతి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలను స్థానిక తహసిల్దార్ సత్యనారాయణ, ఇతర అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మండల వ్యాప్తంగా భూభారతి దరఖాస్తులు ఎన్ని వచ్చాయని, అందులో ఎన్నిటిని ఆమోదించారని, ఎన్ని దరఖాస్తులు తిరస్కరణ అయ్యాయని తహసీల్దార్, అధికారులను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. వచ్చిన దరఖాస్తులలో ఏ ఏ కారణాల చేత తిరస్కరణ అయ్యాయని కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. తిరస్కరణ అయిన దరఖాస్తులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో వచ్చిన దరఖాస్తులపై విచారణ చేయాలని, ఏయే ఆధారాలతో భూమిపై ఉన్నారనే వివరాలను విచారించాలన్నారు. భూభారతి దరఖాస్తుల పరిష్కార చర్యలను మరింత వేగవంతం చేయాలని, ప్రతిరోజు పురోగతి ఉండాలన్నారు. కార్యాలయ సిబ్బందితో మాట్లాడి వారు నిర్వర్తిస్తున్న విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో నాయబ్ తహసిల్దార్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.





# ఆట పాటే కాదు... ఆరాధనా ముఖ్యం



## గణపతి వేడుకల్లో చిన్నారులే లీడింగ్

## నేటి నుంచే గణపతి నవరాత్రి వేడుకలు షురూ



నెక్కొండ,ఆగస్టు 26: ఆబాల గోపాలం ఆరాధించే దైవం వినాయకుడు. ఆయన రూపం ముఖ్యంగా చిన్నపిల్లలను ఎంతో ఆకర్షిస్తుంది. ఆ రూపంలో దాగి ఉన్న అంశాలు ప్రతీకాత్మకంగా నిలిచి మనల్ని అనుక్షణం ముందుకు నడిపిస్తాయి. చిన్నపిల్లలు, యువకులు ముందుండి నడిచే ఉత్సవం ఏదైనా ఉందంటే అది గణపతి నవరాత్రులే... తమతో పాటు తమ తల్లిదండ్రులను, ఇరుగుపొరుగు వారిని ఇందులో భాగస్వాములను చేస్తుండడం చూస్తుంటాము.. వారం పది రోజుల పాటు వారంతా గణపతిని ఏర్పాటు చేసిన గణపతి మండపాల్లోనే పడుకుంటూ, డీజే పాటలు పెట్టుకుంటూ ఎంజాయ్ చేస్తుంటారు.చివరకు వినాయకుడి నిమజ్జనం రోజున చేసే ఊరేగింపు ఇక సరే సరి.అయితే ఇక్కడే ఒక విషయంపై దృష్టి సారించాలంటున్నారు బ్రాహ్మణ వేద జ్యోతిష పురోహిత పండితులు. పెద్దవాళ్లు చేసే పూజలకు ప్రతిఫలం ఆశిస్తుంటారు కదా.. మరి ఈ చిన్న పిల్లలు చేసే పూజలకు ఫలితం వస్తుందా అని ఎప్పుడైనా చూస్తున్నారా.. హా వాళ్లకేమీ కోరికలు ఉంటాయి అనుకుంటున్నారా... విద్యార్థులకు చదువు జ్ఞానం మరింత కావాలి, యువతకు ఉపాధి కావాలి, కాసింత ఉపాధి పొందుతున్న వారికి శాశ్వత ఉద్యోగం కావాలి, ఇవన్నీ ఇప్పటికే ఉన్న యువతకు వివాహం, సంతానం కావాలి. అవి కూడా ఉన్నవారికి జీవితం సాఫీగా సాగి అంతిమ దశలో మోక్షం కావాలి... మరి ఇంత పెద్ద జాబితా పెడితే ఎవరిస్తారు అనుకుంటున్నారా.. తప్పకుండా భక్తిశ్రద్ధలతో పూజిస్తే ఆ గణనాథుడే ప్రసాదిస్తారనీ నెక్కొండకు చెందిన శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయ అర్చకులు బివిఎన్ శాస్త్రి,వేద జ్యోతిష పండితులు, ఇంటర్నేషనల్ ఆస్ట్రో ఎక్సలెన్స్ అవార్డు గ్రహీత బూరుగుపల్లి శ్రవణ్ శాస్త్రి అంటున్నారు... కాకుంటే శాస్త్రం నిర్దేశించిన కొన్ని నియమనిష్టలు, సూత్రాలు పాటించాలన్నారు. ..అబ్బే అవేం కష్టతరం కాదు ,కాస్త మనసు పెడితే ఎంచక్కా చేయొచ్చు .అందరి అభిమానాన్ని చూరగొనవచ్చు. గణేషుడి అనుగ్రహాన్ని పొందవచ్చనీ చెప్పారు.

### ఏం చేయాలి? ఎలా చేయాలి.?

=ఖీగణపతి నవరాత్రుల్లో తొమ్మిది రోజులపాటు మీరు మేము సూచిస్తున్న గణపతి స్తోత్రం చదవండి. కుదిరితే మూడు పూటలా చదవండి. లేకపోతే కనీసం పడుకునే లోపు ఒక్కసారైనా చదవండి. చదివేప్పుడు మాత్రం ఏకాగ్రతతో, భక్తిశ్రద్ధలతో చదవండి. అలాగే ఈ శ్లోకాన్ని తొమ్మిది తెల్ల పేపర్లపై రాయండి. వాటికి కాస్త గంధం పసుపు కుంకుమ పెట్టండి. తొమ్మిదింటిని గణపతి పాదాల వద్ద పెట్టి నమస్కారం చేయండి.8 మంది సత్ బ్రాహ్మణులకు ఇచ్చి వారి ఆశీర్వాదం పొందాలి. దక్షిణ తాంబూలం అందజేసే నమస్కరించండి. 8 మంది సత్ బ్రాహ్మణులు అందుబాటులో లేనట్లయితే చింతించకండి వాటిని నవరాత్రుల చివరి రోజున గణపతి వద్దనే పెట్టి దక్షిణ తాంబూలం పెట్టి నమస్కరించండి. ఊరేగింపుకు ముందు వాటిని తీసి మీరు చదువుకునే పుస్తకాలలో భద్రపరచుకోండి. స్వయంగా నారద మహర్షి ఉద్బోధించిన స్తోత్రాన్ని, ఫలశృతిని ప్రామాణికంగా తీసుకుంటూ మీకు ఈ సూచన చేస్తున్నాము. ఇది ఒక చక్కటి రెమెడీగా భావించి గణపతి ఆశీస్సులకు పాత్రులుకావచ్చు.

**మహిమాన్విత గణపతి స్తోత్రం ఇదే**

వక్రతుండ మహాకాయ సూర్యకోటి సమప్రభ
నిర్విఘ్నం కురుమే దేవ సర్వకార్యేషు సర్వదా
వక్రతుండం చ ఏకదంతం కృష్ణపింగాక్షమేవ చ
గజవక్త్రం లంబోదరంచ వికటం విఘ్ననాయకమ్
గణాధ్యక్షం ఫాలచంద్రం గజాననం ద్విముఖం తదా
గణపతింద్వాదశైతాని యో నామాని స్మరేచ్ఛుభం
విఘ్నేశ్వర ద్వాదశైతాని నామాని ప్రాతఃకలే
యః పఠేత్సః మహాబాగః సుఖసంతోష వర్ధన
విద్యార్థీ లభతే విద్యాం ధనార్థీ లభతే ధనం
పుత్రార్థీ లభతే పుత్రాన్ మోక్షార్థీ లభతే గతిమ్
జపేత్ ఏతాని నామాని సంకటే విఘ్నసంద్రభే
తస్మాత్ సర్వప్రయత్నేషు పఠితవ్యమిదం నృభి

# మట్టి వినాయకులనే ప్రతిష్టిద్దాం

## కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్

## శామంతుల శ్రీనివాస్



వరంగల్ లీగల్: 26 ఆగస్టు: మేజర్ న్యూస్ (సూర్య)వినాయక చవితి సందర్భంగా ప్రజలు పర్యావరణ పరిరక్షణకై మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని, వరంగల్ కాంగ్రెస్ లీగల్ సెల్ చైర్మన్ శామంతుల శ్రీనివాస్ కోరారు. నగరంలోని 34 డివిజన్ శివనగర్ కాంగ్రెస్ అధ్యక్షులు చిట్టీమల్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను ఉచిత పంపిణి కార్యక్రమాన్ని మంగళవారం చేపట్టారు. పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని, భావి తరాలకు కాలుష్య రహిత వాతావరణం కల్పించాలని శ్రీనివాస్ అన్నారు. ఈకార్యక్రమం లో డివిజన్ మహిళా నాయకులు రావుల విజయరాంచందర్, కొర్రపాటి రాధిక, కృష్ణకుమారి, రాజు రమేష్, అశోక్ , లక్ష్మి, అరుణ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్.ఐ లను సన్మానించిన బీజేపీ శ్రేణులు



గీసుగొండ ఆగస్ట్ 26 మేజర్ న్యూస్ (సూర్య): గీసుగొండ పోలీస్ స్టేషన్ కు నూతనంగా నియమితులైన ఎస్.ఐలు కె.అనిల్ కుమార్,రోహిత్ చిలువేరు లను మండల బీజేపీ పార్టీ నాయకులు పుష్పగుచ్ఛం అందచేసి శాలువాతో సన్మానించారు.కార్యక్రమంలో గీసుగొండ బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు చొక్కం శ్రీనివాస్,పరకాల నియోజవర్గ ఇన్చార్జ్ ముల్క ప్రసాద్,గీసుకొండ ఎక్స్ వైస్ ఎంపీపీ కామని భాస్కర్,జిల్లా కౌన్సిల్ మెంబర్ జాన్ విక్రమ్,కోశాధికారి తిరుపతిరెడ్డి,రిటైర్డ్ హెల్త్ ఆఫీసర్ పడిదల కిషన్ రావు,శక్తి కేంద్ర ఇంచార్జ్ ఏడాకుల రాజిరెడ్డి,సోషల్ మీడియా ఇంచార్జ్ చిలువేరు శివకుమార్,కత్తి వెంకన్న, బూరుగుల యుగంధర్,గట్ల బిక్షపతి, ఆకుల వెంకన్న,మాడిశెట్టి రాము, ఎంబడి రాజశేఖర్,ముల్క సత్యనారాయణ, అడ్వాల అఖిల్,దూడల శ్రీకాంత్, సింగిరెడ్డి అనిల్ పాల్గొన్నారు.

## ఆరోగ్యానికి కిశోర రక్ష

### డిప్యూటీ డిఎంహెచ్ఓ డా.కొమురయ్య



గీసుగొండ ఆగస్ట్ 26 మేజర్ న్యూస్ (సూర్య): పాఠశాలలోని విద్యార్థులకు సంపూర్ణ ఆరోగ్యం కోసం కిశోర రక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా డిప్యూటీ డిఎంహెచ్ఓ డా.కొమురయ్య తెలిపారు. మంగళవారం మండలంలోని గొర్రెకుంట జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో కిషోర రక్ష కార్యక్రమంలో భాగంగా 107 మంది విద్యార్థులకు రక్త పరీక్షలు చేశారు.విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులను జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ కొమురయ్య పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కిశోర రక్షలో భాగంగా విద్యార్థులకు రక్త నమూనాలు సేకరించామని విద్యార్థుల ఆరోగ్య పరిస్థితుల వివరాలు హెల్త్ కార్డులో నమోదు చేస్తున్నట్లు తెలిపారు.అవసరాన్ని బట్టి వారికి చికిత్స అందించడంతోపాటు ఉచితంగా మందులు అందచేసినట్లు పేర్కొన్నారు. విద్యార్థులు పరిశుభ్రత పాటించాలని, పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో గీసుకొండ మండల వైద్యాధికారి అరుణ్ కుమార్, వైద్య సిబ్బంది డా. అఖిల్, డాక్టర్ పల్లవి, ఆర్బిఎస్ కె టీం,పాఠశాల ఉపాధ్యాలు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### వినాయక మండపాల దగ్గర

## సీసీ కెమెరాలు అమర్చాలి

### పసర ఎస్ఐ అచ్చ కమలాకర్



గోవిందరావుపేట, ఆగస్టు 26 (మేజర్ న్యూస్ సూర్య): వినాయక చవితి మండపాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని పసర ఎస్సై అచ్చ కమలాకర్ సూచించారు. మంగళవారం ఎస్సై మాట్లాడుతూ గోవిందరావుపేట మండలంలో ప్రతి గ్రామంలో వినాయక మండపాల దగ్గర సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, మండపాల దగ్గర ఎలాంటి మత ఘర్షణలు గాని అల్లర్లు గాని జరగకుండా ప్రత్యేకమైన శ్రద్ధ మండపాలు నిర్వహించే వ్యక్తులే చూసుకోవాలని, పెద్దపెద్ద స్పీకర్లు పెట్టి ప్రజలకు ఇబ్బంది గురి చేయరాదని, ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి పండగ జరుపుకోవాలని ఆయన సూచించారు. వినాయక చవితి మండపాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా తగు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన గోవిందరావుపేట మండల వినాయక చవితి మండపాలను నిర్వహించే వ్యక్తులకు సూచించారు.

# ఏం సాధించారని జనహితయాత్ర

**స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి కోసం ప్రభుత్వం కొత్త డ్రామా**

**అభివృద్ధి కార్యక్రమాలు లేకుండానే జనహిత ఎందుకోసం**

**రాజకీయాల కోసమే టూరిస్ట్ మంత్రులు**

**బిజెపి జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్,**

**బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ ఆగ్రహం**



వర్ధన్నపేట ఆగస్టు 26 మేజర్ న్యూస్ సూర్య: ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను ఏ ఒక్కటి అమలు చేయని కాంగ్రెస్ ప్రభుత్వం ఏం సాధించారని జనహిత కార్యక్రమం పేరుతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో పర్యటించడం విడ్డూరంగా ఉందని వరంగల్ బిజెపి జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్, బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ లు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోనీ ఎంఎంఆర్ గార్డెన్స్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం, ఆ పార్టీ నేతలు వెంపర్లాడుతున్నారని ఆరోపించారు. ఆరు గ్యారంటీల పేరుతో తెలంగాణ ప్రజల్ని మోసం చేసి గద్దె ఎక్కిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఆ హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. వరంగల్ రెండో రాజధాని అంటూనే కనీసం నిధులు విడుదల చేయకుండా ప్రజల్ని మాయ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంతకీ ఏం సాధించారని మంత్రులు జిల్లాలో జనహిత కార్యక్రమం చేపట్టారని నిలదీశారు. జిల్లా మంత్రులు ఇతర మంత్రులను జిల్లాకు తీసుకొస్తూ టూరిస్టు మంత్రుల మిగిలారని పేర్కొన్నారు. జిల్లాలోనే కాదు రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి అడిగేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో ఓట్ల రాజకీయాల కోసం కొత్త డ్రామాకు సీఎం రేవంత్ రెడ్డి తెరతీసారని విమర్శించారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో చేపట్టిన ఈ కార్యక్రమం కనీసం ఆ నియోజకవర్గానికి ఒక్క పైసా అన్న అభివృద్ధి కోసం ఇచ్చారా అంటూ ప్రశ్నించారు. కేవలం ప్రజల్ని మాయ చేసేందుకే రేవంత్ సర్కారు మరో మోసానికి పాటుపడుతోందని వారు మండిపడ్డారు. వరంగల్ కు ఒక్క పైసా ఇవ్వని రేవంత్ రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తానని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. వరంగల్ కు కనీసం బస్టాండ్ ను కూడా నిర్మించలేని దౌర్భాగ్య స్థితిలో రేవంత్ సర్కారు ఉందని వారు ఆరోపించారు. ఇక్కడి జిల్లా మంత్రులు నిధులు తేవడంలో పూర్తిగా విఫలం చెందారని కేవలం రేవంత్ కు తొత్తులుగా మారి ప్రజా ప్రయోజనాలను గాలికి వదిలేశారని విమర్శించారు. ఎవరు ఎన్ని కుయుక్తులు పన్నినా ప్రజలు అన్ని గమనిస్తున్నారని రానున్న ఎన్నికల్లో వారికి తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. 42 శాతం రిజర్వేషన్ అంటూ హల్చల్ చేస్తున్న రేవంత్ సర్కార్ ఎక్కడ చిత్తశుద్ధి లేదని స్పష్టం అవుతోందన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ లకు బుద్ధి చెప్పేందుకు ఓరుగల్లు ప్రజలు సిద్ధమయ్యారని, జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేయడం ఖాయమని వారు పేర్కొన్నారు.ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చలేక ప్రజలకు ముఖం చూపించలేక ఇలాంటి చౌక వారు తప్పుడు రాజకీయ విమర్శలు చేయడం తగదనీ నోరు ఉంది కదా అని ఏది పడితే అది మాట్లాడితే సమాజము ఊరుకోదనారు. బీజేపీ పార్టీకి ప్రజాస్వామ్యం పైన రాజ్యాంగం పైన చట్టాల పైన పూర్తి విశ్వాసం ఉందన్నారు. మొన్నటిదాకా ఈవీఎంలు ఈవీఎంలు అని రాహుల్ గాంధీ మొత్తుకున్నాడనీ ఆ ఈవీఎంలు తెచ్చింది మీ కాంగ్రెస్ పార్టీ అనంగానే మూసుకున్నాడు అని ఎద్దేవా చేశారు. ఇప్పుడు ఓటు చోరీ ఓటు చోరీ అని అరుస్తున్నాడనీ మొదటి ఓటు చోరీ చేసింది రాహుల్ గాంధీ తల్లి సోనియా గాంధీ అని చెప్పగానే మూసుకున్నాడనీ విమర్శించారు. బీహార్లో మీరు గెలిచేది లేదు మీకు సీట్లు వచ్చేది లేదు అందుకే దేశంలో ఏదో ఒక వివాదం చేసి రాజకీయ పబ్బం గడపాలని అక్కడ రాహుల్ గాంధీ ఇక్కడ రేవంత్ రెడ్డి చూస్తున్నాడన్నారు. అవే మాటలు నీతో మాట్లాడిచ్చి నిన్ను సమాజం ముందు అవహేళన చేసే విధంగా నీకు స్క్రిప్టు రాసి పంపించారనీ, పాపం నీకు ఆ విషయం తెలియక నువ్వు అదే స్క్రిప్టును పదే పదే చదువుతు అప్రతిష్ట పాలవుతున్నావని సూచించారు. ఆ రాసిచ్చిన బట్టి స్క్రిప్ట్ ను పక్కకు పెట్టి కనీసం ఒక తెలంగాణ బిడ్డగా బహుజన వాదిగా మాట్లాడితే బాగుంటుంది మహేష్ అన్న అని అన్నారు. నోటికి వచ్చినట్లు మాట్లాడితే తెలంగాణ సమాజము బిజెపి కార్యకర్తలు చూస్తూ ఊరుకోరన్నారు. తెలంగాణలో గత ఎన్నికల్లో మేము నాలుగు ఎంపీ సీట్లు గెలిచాము ఇప్పుడు ఎనిమిది అయ్యాయి అవి. మీ కాంగ్రెస్ పార్టీ మూడు ఎంపీలే గెలిచాయి ఇప్పుడు ఎనిమిది అయ్యాయి ఎలా పెరిగాయి అంటే మీరు కూడా ఓటు చోరీ చేసే గెలిచారా ప్రశ్నించారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరుతో తెలంగాణ బీసీ సమాజాన్ని మోసం చేసింది చాలక ఏ ముఖం పెట్టుకొని నువ్వు తెలంగాణలో తిరుగుతున్నావన్నారు. దమ్ముంటే తక్షణమే 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఇచ్చి స్థానిక సంస్థల ఎన్నికలు పెట్టలన్నారు. 420 హామీలు ఆరు గ్యారెంటీ ల పేరుతో మోసం చేయడమే కాకుండా మరోసారి తెలంగాణ బీసీలను మోసం చేయడానికి ఈ కపట ప్రేమలో ఈ కపటనాటకాలు ఆడుతున్నారు తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్, రాష్ట్ర ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు బన్న ప్రభాకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లాడి తిరుపతిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి సత్యం, జిల్లా కార్యదర్శి జడ సతీష్, అధికార ప్రతినిధి మహేందర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు రాయబారపు కుమారస్వామి , మండల పదాధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పర్యావరణ హితం - మట్టి గణపతుల విగ్రహాలు

**శ్రీలక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో భక్తులకు మట్టి గణపతుల పంపిణీ**

రేగొండ, ఆగస్టు 26, మేజర్ న్యూస్ (సూర్య): కొడవటంచ శ్రీలక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో కమిషనర్ ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం కాలుష్య నియంత్రణ మండలి వారి సహకారంతో మంగళవారం మట్టి గణపతి విగ్రహాలను భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎస్. మహేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆలయ అర్చకులు, ఎన్ఎస్ఆర్ సంస్థల అధినేత సంపత్ రావు, పబ్బ శ్రీనివాస్, ఓదెలు, సిబ్బంది, గ్రామస్తులు, భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వాడకాన్ని నివారించాలని, పర్యావరణానికి మేలు చేసే మట్టి గణపతులను వినియోగించాలని ఆలయ నిర్వాహకులు భక్తులకు సూచించారు.



# భూభారతి సదస్సులలో దరఖాస్తు చేసుకున్న రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేయాలి

## - తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య

**పాలకుర్తి ఆగస్టు 26 మేజర్ న్యూస్ (సూర్య):** పాలకుర్తి మండలంలో ప్రభుత్వం ఆగస్టు 15 వరకు భూ భారతి సదస్సులలో దరఖాస్తు చేసుకున్న రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేయకపోవడం సిగ్గు చర్య అని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రాపర్తి సోమయ్య విమర్శించారు. పాలకుర్తి మండల కేంద్రంలో మంగళ వారం జరిగిన రైతు సంఘం మండల సమావేశంలో సంఘం అధ్యక్షులు బచ్చు శ్రీలత అధ్యక్షత వహించగా రాపర్తి సోమయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ పిలుపులో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఆగస్టు 25, 26 తేదీల్లో జిల్లాలోని అన్ని మండలాల్లో భూ భారతి సదస్సులలో సుమారు 21,018 మంది రైతులు దరఖాస్తు చేసుకున్నారని కానీ జిల్లాలో కేవలం 653 దరఖాస్తులు మాత్రమే పరిష్కారం చేశారని అన్నారు. పాలకుర్తి మండలంలో 3429 మంది దరఖాస్తు చేసుకోగా కేవలం 37 మాత్రమే భూ పరిష్కారం చేసినారని తెలిపారు. మిగిలిన రైతుల సమస్యలు పట్టించుకోకుండా వదిలేశారని అన్నారు. సాగులో ఉన్న భూములన్నిటికి ఫీల్డ్ సర్వే చేసి పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేయాలని, కాస్త లో ఉన్న రైతుల భూములను భూ భారతి లో ఖాస్తూ కాలం చేర్చాలని, ఇది లేకపోవడం వలన రైతులను తీవ్ర నిరాశకు గురిచేస్తోందని విచారం వ్యక్తం చేశారు. భూ సమస్యలపై వెంటనే తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొన్ని డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని పాలకుర్తి నాయబ్ తహసిల్దార్ సదానందం అందజేశారు. వాటిలో సాగులో ఉన్న భూములన్నిటికి తక్షణమే ఫీల్డ్ సర్వే పూర్తి చేసి పాస్ పుస్తకాలు జారీ చేయాలి. ఇప్పటికే ధరణి, భూ భారతి లలో దరఖాస్తు చేసుకున్న 21,018 మంది రైతులకు వెంటనే ప్రాసెస్ చేసి పాస్ పుస్తకాలు ఇవ్వాలి. రైతుల సమస్యలపై పట్టింపులేని ధోరణి మానుకుని, రైతుల ఇబ్బందులను తక్షణం పరిష్కరించాలి. తహసిల్దార్ కార్యాలయం దళారి వ్యవస్థను అరికట్టాలి. ఇప్పటికైనా రైతుల సమస్య పరిష్కరించకపోతే, రైతులతో ఉద్యమాల ద్వారా కలెక్టర్, ప్రజా భవన్ ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ఇంద్రారెడ్డి, నాగరాజు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# మట్టి వినాయకులను పూజించండి పర్యావరణాన్ని కాపాడండి



**భీమదేవరపల్లి, ఆగస్టు 26(మేజర్ న్యూస్ సూర్య):** మట్టి వినాయకులను పూజించండి పర్యావరణాన్ని కాపాడండి అని నేషనల్ గ్రీన్ కార్ప్స్ ఇచ్చిన పిలుపుమేరకు విద్యార్థులు మట్టి విగ్రహాలను తయారు చేశారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ బాలికల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం నేషనల్ గ్రీన్ కార్ప్స్ (ఎన్ జి సి) ఆధ్వర్యంలో పర్యావరణహితమైన మట్టి గణపతి విగ్రహాలను విద్యార్థులు తయారు చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రభావతి పర్యవేక్షణలో విద్యార్థులు గణపతి ప్రతిమలను తయారుచేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేస్తామని ఉపాధ్యాయులు, విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నియంత్రణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జ్యోతి, సుకన్య, ఇందిరా, రామానుజ స్వామి, కవిత, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగోత్ శ్రీను పార్థివ దేహానికి నివాళులు అర్పించిన మాజీ మార్కెట్ చైర్మన్ నీలం సుహాసిని దుర్గేష్, మాజీ జడ్పిటిసి శ్రీనాథ్ రెడ్డి, బీఆర్ఎస్ టౌన్ పార్టీ అధ్యక్షుడు గుగులోత్ వీరు నాయక్



**కేసముద్రం,ఆగస్టు 26:** కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని కట్టు కాలువకు చెందిన అంగోత్ శీను అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందగా విషయం తెలుసుకున్న మార్కెట్ మాజీ చైర్మన్ నీలం సుహాసిని దుర్గేష్, మాజీ జడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ కేసముద్రం పట్టణ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్ మృతుడు శీను పార్థివదేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చి, దహన సంస్కారాలకు రూ. 5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. మృతదేహాన్ని సందర్శించిన వారిలో ధన్నసరి పిఎసిఎస్ డైరెక్టర్ కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి,సట్ల శీను,బానోత్ వెంకన్న నాయక్, అంగోత్ రమేష్, వంగల అశోక్ తదితరులు ఉన్నారు.

# పలు పార్టీ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**పాలకుర్తి ఆగస్టు 26 మేజర్ న్యూస్ (సూర్య):** పాలకుర్తి మండలంలోని వివిధ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలను పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి మంగళవారం వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. మండలంలోని గూడూరు, బమ్మెర, మల్లం పల్లి,మైలారం, చీమలబావి తండా, విష్ణుపురం, విస్నూరు, లక్ష్మినారాయణ పురం, ఈరవెన్ను గ్రామాల్లో పలు బాధిత కుటుంబాలకు పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమాల్లో కొడకండ్ల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు గిరాగాని కుమారస్వామి, మాజీ దేవస్థాన చైర్మన్ చిలివేరు కృష్ణమూర్తి, మాదాసు హరీష్, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆంగోత్ శ్రీనివాస్ పార్థివదేహానికి నివాళులర్పించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు



**కేసముద్రం,ఆగస్టు 26:** కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని కట్టు కాల్వకు చెందిన ఆంగోత్ శ్రీనివాస్ సోమవారం అనారోగ్యం తో మృతి చెందగా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ కేసముద్రం మండల అధ్యక్షులు, ధన్నసరి సింగల్ విండో వైస్ చైర్మన్ అల్లం నాగేశ్వర్ రావు మంగళవారం శ్రీనివాస్ పార్థీవ దేహాన్ని సందర్శించి, పూల మాలవేసి నివాళులర్పించి, మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చారు. పరామర్శించిన వారిలో అల్లం నాగేశ్వర్ రావు వెంట తరాల సుధాకర్, ఎండీ రఫీ,బాలు నాయక్, అల్లం గణేష్ యాదవ్, బధ్య నాయక్, తోట అఖిల్, బానోత్ వెంకన్న, అమ్ము నాయక్, ఆంగోత్ శంకర్, వాల్య నాయక్, సిహెచ్ కుమార్, ఎండీ సమీర్, హరి కృష్ణ,బానోత్ అభి,వినోద్, హర్ష, నరేష్, తదితరులు ఉన్నారు.

# టిజిఎస్ ఆర్టిసి మహబూబాబాద్ డిపోను సందర్శించిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్







**మహబూబాబాద్ ఆగస్టు 26 మేజర్ న్యూస్ (సూర్య):** మహబూబాబాద్ డిపోను మంగళవారం టీ జి ఎస్ ఆర్ టి సి కరీంనగర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సోలోమన్ సందర్శించారు. ఈ ఈ సందర్భంగా మెయింటెనెన్స్, సెక్యూరిటీ,గ్యారేజ్ విభాగములను సందర్శించారు. బస్సుల మన్నిక,వాటికి ఇవ్వవలసిన మెయింటెనెన్స్ గురించి మెకానిక్ లకు వివరించారు .ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ టీం- 20 సూపర్వైజర్ లతో డిపో యొక్క అభివృద్ధి కొరకు, మహాలక్ష్మి పథకానికి మరింత ప్రాధాన్యత ఇస్తూ డిపో అభివృద్ధికి ఫెయిర్ పెయిడ్ అమౌంట్, మహాలక్ష్మి అమౌంట్ను పెంచుట డిపోని వరంగల్ రీజియన్ లో, తెలంగాణ రాష్ట్రంలో అన్ని డిపోలలో నెంబర్ వన్ గా ఉండుటకు ముఖ్య సూచనలు చేశారు. ఇట్టి కార్యక్రమంలో డిపో మేనేజర్ ఎం శివప్రసాద్, సూపరిండెంట్ శ్రీమన్నారాయణ ,ఎం.ఎఫ్ .పాపిరెడ్డి,టి ఐ త్రి రాములు ,ఎడిసిలు, ఆఫీస్ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది,వెల్ఫేర్ బోర్డ్ మెంబర్స్ మరియు వి. బి. ఓలు ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# భూ భారతి దరఖాస్తులను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

- తహశీల్దార్ కార్యాలయంలో జరిగే దళారి వ్యవస్థను అరికట్టాలి
- ఆగస్టు 15 లోపు భూ సమస్యలు పరిష్కరిస్తామని గాలికొదిలేశారు
- ధరణి, భూ భారతి దరఖాస్తులను పరిష్కరించి రైతులకు న్యాయం చేయాలని ఎమ్మార్వోకు వినతి
- తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి పయ్యావుల భిక్షపతి

**దేవరుప్పుల ఆగస్టు 26 మేజర్ న్యూస్ (సూర్య):** భూ భారతి సదస్సులలో దరఖాస్తు చేసుకున్న రైతుల దరఖాస్తులను పరిశీలించి, సాగులో ఉన్న భూములన్నిటికి ఫీల్డ్ సర్వే నిర్వహించి రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేయాలని ప్రభుత్వం ఆగస్టు 15 లోపు భూ భారతి సదస్సులలో దరఖాస్తు చేసుకున్న రైతులందరికీ పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేసి భూ సమస్యలను పరిష్కరిస్తామని భూభారతి సదస్సులలో చెప్పి ఇప్పటి వరకు పరిష్కరించకపోవడం సిగ్గు చేటని ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి పయ్యావుల భిక్షపతి విమర్శించారు. మంగళవారం మండల అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ అధ్యక్షతన వహించగా పయ్యావుల భిక్షపతి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ పిలుపులో జిల్లా వ్యాప్తంగా ఆగస్టు 25, 26 తేదీల్లో జిల్లాలోని అన్ని మండలాల్లో భూ భారతి సదస్సులలో సుమారు 21,018 మంది



రైతులు దరఖాస్తు చేసుకున్నారని కానీ జిల్లాలో కేవలం 653 దరఖాస్తులు మాత్రమే పరిష్కారం చేశారని అన్నారు. దేవరుప్పుల మండలంలో 2321 మంది దరఖాస్తు చేసుకుంటే ఒక్కరి సమస్య కూడా పరిష్కారం చేయలేదని, మిగిలిన సమస్యలను గాలికి వదిలేశారని, సాగులో ఉన్న భూములన్నిటికి ఫీల్డ్ సర్వే చేసి పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేయాలని అన్నారు. అనంతరం ధరణి, భూ భారతి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని స్థానిక తహశీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ధరణి, భూ భారతిలలో దరఖాస్తు చేసుకున్న రైతులకు వెంటనే ప్రాసెస్ చేసి పాస్ పుస్తకాలు ఇవ్వాలన్నారు. రైతుల సమస్యలపై పట్టింపులేని ధోరణి మానుకుని, రైతుల భూ సమస్యలను తక్షణమే పరిష్కరించాలన్నారు. తహశీల్దార్ కార్యాలయంలో జరిగే దళారి వ్యవస్థను అరికట్టాలన్నారు. ఇప్పటికైనా రైతుల సమస్యలు పరిష్కరించకపోతే, రైతుల ఆగ్రహం ఉధృతమవుతుందని, అదే విధంగా కలెక్టరేట్, ప్రజాభవన్ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు జాటోత్ రాములు జాటోత్ నరసింహా బోనగిరి నరసయ్య కంభంపాటి యాదయ్య ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకులనే పూజిద్దాం



**జనగామ టౌన్ ఆగస్టు 26 మేజర్ న్యూస్ సూర్య :** జనగామలో నెహ్రూపార్కు దగ్గర మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ మాట్లాడుతూ వివిధ రంగులతో, విష రసాయనాలతో తయారు చేసిన వినాయక ప్రతిమలు జలజీవ రాశులకు కలిగి స్తున్నందున భక్తులు వినాయక చవితి పండుగ మట్టి ప్రతిమలను పూజకు వినియోగించి పర్యావ రణ పరిరక్షణకు పాటు పడాలని. మంగళవారం పట్టణంలోని నెహ్రూ చౌక్ వద్ద మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సరఫరా చేసిన మట్టి విగ్రహాలను మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ భక్తులకు పంపిణీ చేశారు ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ .. పర్యావరణ హితం కోరేందుకు వివిధ ఆకర్షణీ యమైన రంగులతో తయారు చేసిన వినాయక ప్రతిమలు పూజలకు వినియో గించరా దని తద్వారా పర్యావరణ పరిరక్షణకు నష్టం వాటిల్లుతుందని రంగు రంగుల విగ్రహాలు నిమజ్జనంలో విష రసాయనాలు వెదజల్లడం ద్వారా జల కాలుష్యాన్ని పెంచుతాయని, తద్వారా జల జీవరాశులు అంతరించిపోతాయి అన్నారు. మట్టి ప్రతిమలను పూజించి సంస్కృతి సాంప్ర దాయాలను పరిరక్షిస్తూ పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరం భాగస్వాముల మవుదామ న్నారు. కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి మరియు మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మదర్ థెరిసా జయంతి వేడుకలు

**కేసముద్రం, ఆగస్టు 26 :** కేసముద్రం మండల కేంద్రంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్లో మంగళవారం మదర్ థెరిసా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ మదర్ తెరిసా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కరస్పాండెంట్ యాకాంతం గౌడ్ మాట్లాడుతూ.. మదర్ థెరీసా ప్రపంచానికి త్యాగం, సేవ, కరుణకు ప్రతీకగా నిలిచారని తెలిపారు. పేదలు, అనాథలు, నిరాధారుల సేవలో ఆమె చేసిన కృషి ఎప్పటికీ మరువలేనిదని, విద్యార్థులు మదర్ తెరిసా జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని సమాజానికి సేవ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు



## పోచమ్మ దేవాలయంలో మహా అన్నదానం



**జనగామ టౌన్,ఆగష్టు 26 మేజర్ న్యూస్ సూర్య :** జనగామ కేంద్రంలోని స్థానిక పోచమ్మ దేవాలయంలో ప్రతి సంవత్సరం శ్రావణమాసం అయిపోగానే, జనగామ పట్టణంలోని అన్ని బోనాలు పోచమ్మ తల్లికి సమర్పించిన తర్వాత ప్రతి సంవత్సరం పోచమ్మ దేవాలయం కమిటీ సభ్యులు మహా అన్నదానం కార్యక్రమం చేపడతారు. అలాగే ఈ సంవత్సరం చేపట్టిన మహా అన్నదానం కార్యక్రమంలో సుమారు 800 మంది వరకు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. జనగామ పట్టణం ప్రధాన కూడలిలో దేవాలయం ఇవ్వడం వలన ప్రజలు తండోపతండాలుగా భారీ సంఖ్యలో హాజరైనారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు నిడిగొండ రాములు, తాడూరు వెంకటయ్య, ముత్యాలు, కృష్ణ, కేశవులు, నరసింహులు, శంకర్మ,మహేందర్, వెంకటేష్ పాల్గొన్నారు.

## పాలకుర్తి లో మట్టి గణపతి విగ్రహాలను పంపిణి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి





**పాలకుర్తి ఆగస్టు 26 మేజర్ న్యూస్ (సూర్య):** పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మరియు పాలకుర్తి రాజీవ్ చౌరస్తాలో అడుగు దినపత్రిక ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాలను పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ గణపతి నవరాత్రుల సందర్భంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వలన పర్యావరణానికి కలిగే నష్టం గురించి అవగాహన కల్పిస్తూ, మట్టి వినాయకులను వినియోగించడం ద్వారానే పర్యావరణం కాపాడబడుతుందని పేర్కొన్నారు. రసాయనాలు లేని మట్టి విగ్రహాలు నీటిలో కలిసిపోయేలా ఉండటమే కాకుండా, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన ప్రకృతి వాతావరణం అందించడానికి ఇది మంచి సంప్రదాయం అవుతుందని తెలిపారు..పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. పిల్లల్లో చిన్నప్పటి నుంచే పర్యావరణ హితమైన ఆచారాలను అలవాటు చేయాలని తల్లిదండ్రులకు సూచించారు. మట్టి వినాయకుల వినియోగం ద్వారా భక్తి భావనతో పాటు భూమాతకు మేలు జరుగుతుందని పేర్కొన్నారు.ఆమె వెంట స్థానిక కాంగ్రెస్ నాయకులు, యువజన సంఘాలు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతితో పర్యావరణాన్ని కాపాడుదాం



**దేవరుప్పుల ఆగస్టు 26 మేజర్ న్యూస్ (సూర్య):** మట్టి గణపతి విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని కాపాడుదామని ఆర్యవైశ్య సంఘం దేవరుప్పుల అధ్యక్షులు ఇరుకుల శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను మండల వాసులకు ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. అదే రసాయనిక విగ్రహాలు వాడితే పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ మట్టి గణపతినే పూజించాలని ఈ సందర్భంగా నినాదించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వనమాల శ్రీనివాస్ కోశాధికారి యామ సంతోష్ సభ్యులు బుక్క రాములు బుక్క శ్రీధర్ శ్రీరంగం సందీప్ మాశెట్టి గౌతమ్ గ్రామస్తులు చిలుపురం సోమయ్య అంకాల సోమనారాయణ ఏల మంజులత వీరేశం అంకాల యాదగిరి నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**- మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి..**



**కేసముద్రం,ఆగస్టు 26:** నిరుపేద ప్రజల సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అని కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి అన్నారు. మంగళవారం కల్వల గ్రామపంచాయతీ కార్యాలయంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవ రెడ్డి చేతుల మీదుగా రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన నూతన రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రజలు సంతోషంగా ఉండాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అన్నారు. రాష్ట్రంలోని చాలామంది నిరుపేదలు గత పది సంవత్సరాల నుండి నూతన రేషన్ కార్డుల కోసం ఎదురు చూసి విసిగిపోయారని అన్నారు. నిరుపేదలకు నూతన రేషన్ కార్డులను మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి పేర్కొన్నారు. ఈకార్యక్రమములో లబ్ధిదారులు, పంచాయతీ కార్యదర్శి అరుణ్ జ్యోతి,గ్రామ బిల్ కలెక్టర్ కందిపాటి నాగరాజు,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గండి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెరుమాండ్ల ఎల్లగౌడ్, కొమ్మాల జయేందర్, పెదగోని రవి,దినేష్, యుగేందర్,గ్రామ రేషన్ డీలర్లు రాజయ్య, ఉప్పలమ్మ,రమేష్ తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# పీఎం కేయుఎస్యూఎం పథకానికి రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ ఇవ్వాలి

**- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ భూక్య శ్రీనివాస్ నాయక్**

**కేసముద్రం,ఆగస్టు 26:** ప్రధానమంత్రి కిసాన్ ఉర్జా సురక్ష ఏవం ఉత్థాన్ మహాభియాన్ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం రైతులు తమ సొంత వ్యవసాయ భూముల్లో 1 మెగా వాట్ లేదా 2 మెగా వాట్స్ సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేసుకునేందుకు ఓ మంచి అవకాశం కల్పించిందని, ఇది రైతులకు ఎంతో సంతోషదాయకమైన విషయం అని మండలంలోని తౌర్య తండా మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భూక్య శ్రీనివాస్ నాయక్ అన్నారు. మంగళవారం శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ... ఒక మెగా వాట్ సోలార్ పవర్ ప్లాంట్ కు 3.5 కోట్లు వ్యయం అవుతుందని, ఇంత పెద్ద ఎత్తున,భారీ వ్యయం కావడంతో బ్యాంకులు రైతులకు పూర్తిస్థాయిలో రుణాలు ఇవ్వడానికి ముందుకు రావడం లేదని అన్నారు. అలాగే రైతుల దగ్గర ఇంత పెద్ద ఎత్తున డబ్బులు లేకపోవడంతో ఈ పథకం ముందుకు సాగడంలో జాప్యం జరుగుతుందని, ఈ పథకం ముందుకు సాగాలంటే రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీ రైతులకు 50 శాతం సబ్సిడీ ఇచ్చి ఆదుకొని ఈ పథకాన్ని ముందుకు తీసుకపోవాల్సిందిగా శ్రీనివాస్ నాయక్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కేంద్ర ప్రభుత్వం మన తెలంగాణ రాష్ట్రానికి 1450 మెగా వాట్స్ వరకు సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసుకోనుటకు అనుమతి ఇచ్చిందని కాని రైతులు 1150 మెగావాట్ల వరకు సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేసుకోవడానికి మాత్రమే ఇప్పటివరకు పవర్ పర్చేస్ అగ్రిమెంట్ (పీపీఏ) చేసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తే ఈ పథకం ముందుకు సాగుతుందని,రాష్ట్ర ప్రభుత్వానికి సైతం లాభదాయకంగా ఉంటుందని తెలిపారు. ఈ పథకం ద్వారా ఒక యూనిట్ కు రైతుకు ఇచ్చే రూపాయలు 3.13 మాత్రమే కాని రాష్ట్ర ప్రభుత్వం వివిధ సంస్థల నుండి సుమారుగా 9 నుండి 10 రూపాయల వరకు డబ్బులు వెచ్చించి విద్యుత్ కొనుగోలు చేస్తుందని, అలాగే ఒక యూనిట్ కు 5 రూపాయల వరకు ఈ పథకం కింద రైతులకు చెల్లిస్తే రైతులకు ఎంతో కొంత లాభ దాయకంగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తౌర్య తండ మాజీ సర్పంచ్ భూక్య శ్రీనివాస్ నాయక్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.



# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేయాలి

**కేసముద్రం, ఆగస్టు 26:** కేసముద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేయాలని సిపిఐ మండల నాయకులు మంద భాస్కర్ అన్నారు. మంగళవారం కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యాధికారి నంబికిషోర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంద భాస్కర్ మాట్లాడుతూ కిడ్నీ సంబంధిత వ్యాధిగ్రస్తులు డయాలసిస్ చేయించుకోవడానికి దాదాపు 20 కిలోమీటర్లు దూరంలో ఉన్న మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి పోవడానికి చాలా ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. కేసముద్రం మున్సిపాలిటీగా ఏర్పాటైనందున స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం వలన కిడ్నీ వ్యాధిగ్రస్తులకు ఉపయోగకరంగా



ఉంటుందన్నారు. వ్యాధిగ్రస్తుల బాధలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం,వైద్యశాఖ అధికారులు చొరవ చూపి డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలన్నారు. ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలన్నారు. అదేవిధంగా ప్రజలకు నిరంతరం వైద్యం అందించేందుకు 24 గంటల ఆసుపత్రి మంజూరైనందున నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కాసు సాయిచరణ్,షేక్ ఇమామ్,జూకంటి రవి తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సరిపడా యూరియా అందించడంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

**సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు శివారపు శ్రీధర్**

**కేసముద్రం, ఆగస్టు 26:** రైతులకు సరిపడా యూరియా అందించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ కేసముద్రం, ఇనుగుర్తి మండలాల సబ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కేసముద్రం మండల తహసీల్దార్ జి.వివేక్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కేసముద్రం,ఇనుగుర్తి సంయుక్త మండలాల సబ్ డివిజన్ కమిటీ కార్యదర్శి కొట్టం అంజయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా నాయకులు శివారపు శ్రీధర్ పాల్గొని మాట్లాడుతూ..ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన రోజునుండి యూరియా దొరకక రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని ఆరోపించారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల పంటలకు సరిపడ ఎరువులు,యూరియాను అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం,ఇనుగుర్తి సంయుక్త మండలాల ఎస్ డి ఎల్ సి నాయకులు బట్టు నాగేశ్వరరావు, వాంకుడు హథిరాం, బొమ్మగాని వెంకన్న, నూకల లింగస్వామి, అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ మండల నాయకులు అంబటి నాగమల్లు, ఐఎఫ్టియు నాయకులు బెజ్జంకి బ్రహ్మాచారి,బండి రాజు, సిహెచ్ వెంకటేష్ పాల్గొన్నారు.



# విద్యుత్ భద్రత ప్రమాదాల నివారణపై రైతులతో విద్యుత్ అధికారులు



**నర్సింహులపేట ఆగస్టు 26 సూర్యా మేజర్ న్యూస్.** విద్యుత్ భద్రత ప్రమాదాల నివారణ పై రైతులతో విద్యుత్ అధికారులు.మంగళవారం మండల కేంద్రంలో విద్యుత్ శాఖ వారి ఆధ్వర్యంలో విద్యుత్ భద్రత మరియు ప్రమాదాల నివారణ కార్యక్రమం పెద్ద నాగారం స్టేజి జగ్యా తండా గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా డిఈ టెక్నికల్ హీరా లాల్ మాట్లాడుతూ వర్షాలు కురుస్తున్నందున గ్రామస్తులకు విద్యుత్ ప్రమాదాల గురించి మరియు భద్రతల గురించి వివరిస్తూ మీ యొక్క ఇంటి అవసరాల కొరకు నాణ్యమైన విద్యుత్ వైర్లను వాడాలని అలాగే పరిసరాలలో బట్టలు ఆరవేయడానికి జిఐ వైరు వాడరాదు అలాగే పంట పొలాల వద్ద ప్రమాదకరంగా ఉన్న లైన్లు మరియు కరెంటు ప్రవహించే ఎటువంటి వైరు (లైన్) తెగిపడిన అలాగే ట్రాన్స్ఫార్మర్ల వద్ద ఫీజులు పోయిన మీ విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించగలరని రైతులకు విజ్ఞప్తి చేశారు.మీరు నేరుగా వేసినచో ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది కనుక ఎటువంటి అంతరాయం కలిగిన మీరు మరమ్మత్తులు చేయకుండా మీ దగ్గరలోని విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించగలరని కోరారు. విద్యుత్ ప్రమాదాల నివారణ కొరకు రైతులు, గ్రామస్తులు సహకరించగలరని గ్రామంలో విద్యుత్ వినియోగదారులను కోరారు. ఈ కార్యక్రమంలో డి ఈ టెక్నికల్, హీరా లాల్, ఏ డి ఈ లోకనాథ్ రెడ్డి, ఏఈ పాండు నాయక్,లైన్ ఇన్స్పెక్టర్ మల్సూర్, లైన్మెన్ లింగయ్య ఏ.ఎల్.ఎం అశోక్, ప్రశాంత్, రఫీ, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానిక సమస్యలు సైతం పరిష్కరించలేని ఎమ్మెల్యే రాజీనామా చేయాలి

## - బిజెపి ఆధ్వర్యంలో ధర్నా
## - పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్ రెడ్డి



**పాలకుర్తి ఆగస్టు 26 మేజర్ న్యూస్ (సూర్య):** స్థానిక సమస్యల సాధనకై భారతీయ జనతా పార్టీ పాలకుర్తి మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా బిజెపి రాష్ట్రకార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సమస్యలను సైతం కనీస స్థాయిలో పరిష్కరించలేని శాసనసభ్యురాలు యశస్విని‌రెడ్డి బేషరతుగా రాజీనామా చెయ్యాలని డిమాండ్ చేశారు. మండలంలో నిరుపేదలను విస్మరించి కాంగ్రేస్ కార్యకర్తలకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించడం శోచనీయమని, గత ప్రభుత్వం కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. మండలం లోని గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణం వెంటనే చేపట్టాలని మురుగు కాలువల నిర్మాణం పారిశుధ్యం పరిశుభ్రత పై స్థానిక అధికారులు చొరవ చూపాలని అన్నారు. ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. మండలంలోని రైతులు సింగిల్ ఫేస్ విద్యుత్ సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని సమస్యను అధిగమించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. పై మౌలిక సమస్యలపై స్థానిక శాసనసభ్యురాలు స్పందించకపోయినట్లయితే బిజెపి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడిస్తామని హెచ్చరించారు. ఆనంతరం బిజెపి నాయకులు స్థానిక తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చింత సృజన్, జిల్లా కార్యదర్శి దుంపల సంపత్, పులిగిల్ల ఉపేందర్, జిల్లా నాయకులు కడుదుల నిరంజన్, ప్రధాన కార్యదర్శులు, వేల్పుల దేవరాజ్, పెనుగొండ సోమేశ్వర్, పట్టణ అధ్యక్షులు పబ్బ సంతోష్, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు లకావత్ రవి, బూత్ అధ్యక్షులు బెల్లి సతీష్, బొందుగుల రాము, మారుజోడు శంకర్, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాల పంపిణీ



**పాలకుర్తి ఆగస్టు 26 మేజర్ న్యూస్ (సూర్య):** పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలు వినియోగించాలని ఆలయ ఈ ఓ సల్వాది మోహన్ బాబు, ఆలయ సూపర్ డెంట్ కొత్తపల్లి వెంకటయ్య లు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఆదేశాలతో ఉచితంగా మట్టి విగ్రహాలను భక్తులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. పర్యావరణ హితం ప్లాస్టర్ ఆఫ్ పారిస్, కెమికల్ రంగులు వినియోగం వల్ల నీరు, భూమి కలుషితం అవుతుందని భక్తులకు అవగాహన కల్పించారు . ప్రకృతి సహజ సిద్ధంగా లభించే మట్టి వినియోగం ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించుకోవచ్చని, సంప్రదాయ ఆచారాలను కాపాడుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు దేవగిరి లక్ష్మన్న,దేవగిరి రమేష్ , దేవగిరి అనిల్ కుమార్, మత్తగజం నాగరాజు, ఆలయ సిబ్బంది రాములు, రమేష్, ఓం ప్రకాష్ భక్తులు పాల్గొన్నారు.

# ఐ.వి.ఎఫ్ ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి వినాయకుల పంపిణి




**పాలకుర్తి ఆగస్టు 26 మేజర్ న్యూస్ (సూర్య) :** అంతర్జాతీయ ఆర్య వైశ్య సంఘం ఐ వి ఎఫ్ పాలకుర్తి ఆధ్వర్యంలో పాలకుర్తి చౌరస్తా లో పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా మండల అధ్యక్షుడు బీజ్జల సోమన్న, కోఆర్డినేటర్ ఆనంతుల వెంకటేశ్వర్లు నేత్రత్వంలో, సుధా టెక్నో స్కూల్ సౌజన్యంతో 400 మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మట్టి వినాయకుల ద్వారా కలిగే లాభాలను తెలియచేస్తూ, ప్లాస్టర్ అఫ్ పారిస్, రసాయానాల ద్వారా చేసే విగ్రహాల వలన జరిగే నష్టాలను వారు తెలియజేశారు. వర్షం కారణంగా నిర్వహకులు మట్టి గణపతి మూర్తులను చుట్టూ పక్కల గ్రామాలలో కి వెళ్లి కూడా అందించడం జరిగింది, గత నాలుగు సంవత్సరాలుగా మట్టి వినాయకులు పంపిణి చేయడాన్ని నాయకులు ప్రత్యేకంగా అభినందించారు, ఆర్య వైశ్యులలో ఉన్న అన్ని సంఘాలు ఐక్యమత్యంగా ఉండాలని తద్వారా సంఘ అభివృద్ధికి దోహధం అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో ఐ వి ఎఫ్ జిల్లా కోశాధికారి రాపాక విజయ్, ఆర్యవైశ్య సంఘం మండల నాయకులు రాపాక సుధాకర్, చీదర జగదీష్, బజ్జురి వేణుగోపాల్, రాపాక సత్యనారాయణ, బోనగిరి రంగయ్య, తమ్మి కృష్ణమూర్తి, అవొపా అధ్యక్షులు బోనగిరి కృష్ణమూర్తి, వాసవి క్లబ్ అధ్యక్షులు మెతుకు రాజు, నంగునూరి సోమన్న, దొడ్డ వెంకన్న, రాపాక రమేష్,అల్లాడి వెంకన్న, నంగునూరి మధు,పబ్బ సంతోష్,ఐ వి ఎఫ్ మండల కోశాధికారి బొగ్గారాపు వెంకన్న, ఆనంతులసోమేశ్వర్ యువ నాయకులు కొండా సునీల్, దొడ్డ సతీష్, భాస్కర్,మహేష్, అనిల్, శ్యామ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై ఎమ్మార్వో కు వినతి పత్రం అందించిన బిజెపి నాయకులు




**పెద్దవంగర, ఆగస్టు 26, (సూర్య న్యూస్):** ప్రజా సమస్యలపై స్థానిక ఎమ్మార్వో మహేందర్ కు బిజెపి వినతి పత్రం అందించారు. మంగళవారం మండల కేంద్రంలో స్థానిక తాహసిల్దార్ కార్యాలయం నందు ఎమ్మార్వో మహేందర్ కు మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు కట్టోజు భాస్కరాచారి ఆధ్వర్యంలో మండలంలో ఉన్నటువంటి ప్రజా సమస్యలపై వినతి పత్రాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఉపాధ్యక్షుడు చింత సృజన్ కుమార్, రంగు రాములు గౌడ్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో మురికి కాలువల నిర్మాణం, మండల కేంద్రంలో బస్ షెల్టర్, పబ్లిక్ టాయిలెట్స్ నిర్మాణం, ప్రతి గ్రామంలో లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం, సిసి రోడ్ల నిర్మాణం, లబ్ధిదారులకు పెన్షన్, రవాణా సౌకర్యం, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడం మరియు ముఖ్యంగా రైతులకు యూరియా కొరత లాంటి సమస్యలను వెంటనే తీర్చాలని స్థానిక ఎమ్మార్వోను కోరారు. ఈ కార్యక్రమంలో కొడకండ్ల మండల పార్టీ అధ్యక్షుడు ఉపేందర్, మండల ప్రధాన కార్యదర్శి కొయ్యాడి ముఖేష్ గౌడ్, నాయకులు తలారి సోమన్న, జాటోత్ శంకర్,వెంకన్న, బాలు, కిరణ్, గణేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో గులాబీ జెండా ఎగరేస్తాం

## - బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లేతాకుల సంజీవరెడ్డి





**ఆత్మకూరు ఆగస్టు 26, మేజర్ న్యూస్ (సూర్య):** మంగళవారం పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశానుసారం ఆత్మకూరు మండలంలోని కటాక్షపూర్,హౌస్ బుజుర్గ్ గ్రామాల్లో బారాస పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీరాంశెట్టి సుమన్, హౌస్ బుజుర్గ్ గ్రామ ఉపాధ్యక్షుడు ముత్యాల మహేందర్ అధ్యక్షతన, మండల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో బారాస పార్టీ గ్రామ విస్తృత స్థాయి సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాల్లో మండల అధ్యక్షులు లేతాకుల సంజీవరెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో బారాస ప్రభుత్వం ప్రవేశపెట్టిన ,సంక్షేమ పథకాలు,ధర్మారెడ్డి చేసిన పనులు మాత్రమే కనిపిస్తున్నాయన్నారు. కెసిఆర్ పెట్టిన సంక్షేమ పథకాలు బీఆర్ఎస్ అర్హులైన లబ్ధిదారులకు అధికారుల ద్వారా అందిస్తే, ఈ రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం వారి నాయకుల దగ్గరకు పోయిన వాళ్లకు డబ్బులు తీసుకొని ఇప్పిస్తున్నారని,నేరుగా ఎమ్మెల్యే దగ్గరకు వెళ్ళినా,క్రింది స్థాయి నాయకులను కలవ మనడం వారిని ప్రోత్సహించడం అవుతోందన్నారు.

ఈ సమావేశాల్లో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమారస్వామి మాజీ ఏ ఎం సి చైర్మన్లు బొళ్లబోయిన రవియాదవ్,కాంతాల కేశవరెడ్డి సర్పంచ్ ల ఫోరమ్ మాజీ మండల అధ్యక్షులు సావురే రాజేశ్వరరావు రెండు గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు,యూత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముందస్తు వినాయక చవితి సంబురాలు నెహ్రూ పార్క్ సెయింట్ మేరీస్ పాఠశాలలో





**జనగామ టౌన్ ఆగస్టు 26 మేజర్ న్యూస్ సూర్య :** స్థానిక నెహ్రూ పార్క్ సెయింట్ మేరీస్ పాఠశాలలో ముందస్తు వినాయక చవితి పండుగను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు..దానిలో భాగంగా ప్రకృతిని కాపాడే దిశగా విద్యార్థులకు వినాయక విగ్రహాల తయారీ పోటీలను పాఠశాలలో నిర్వహించారు...దీనిలో చిన్నా పెద్ద అనే తేడాలు లేకుండా విద్యార్థులు అందరూ మట్టి విగ్రహాలను తయారు చేసి ఉపాధ్యాయులను అబ్బురపరిచారు. పర్యావరణాన్ని కాపాడటమే మన ధ్యేయంగా విద్యార్థులు చాలా ఉత్సాహంతో ఈ పోటీలో పాల్గొని దాదాపుగా 300 మట్టి విగ్రహాలను తయారు చేశారు.. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బసాని శ్రీధర్ రెడ్డి గారు మాట్లాడుతూ ప్రతి ఒక పండుగలో ఉన్న ప్రత్యేకతను తెలుసుకొని , సంప్రదాయాలను కాపాడుకోవాలి అని విద్యార్థులకు సందేశం ఇవ్వడం జరగింది..

# వినాయక చవితి పండగను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి

## -మాజీ ఎమ్మెల్యే హరిప్రియ



**బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,ఆగస్టు 26:** నియోజకవర్గ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేసిన ఇల్లందు నియోజకవర్గ మాజీ శాసన సభ్యురాలు బానోత్ హరిప్రియ నాయక్. ఇల్లందు నియోజకవర్గ ప్రజలందరికీ వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ శుభాకాంక్షలు తెలియజేశారు..ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ మాట్లాడుతూ.... పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టితో తయారుచేసిన వినాయక ప్రతిమలను ఏర్పాటు చేసుకుందామని, పర్యావరణ పరిరక్షణకు అందరం కలిసి చర్యలు తీసుకుందాం అని పిలుపునిచ్చారు.. తొమ్మిది రోజులపాటు భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలి అని అన్నారు. వినాయకుని ఆశీస్సులతో ప్రజల సకల విఘ్నలు తొలగిపోవాలని అందరికీ శుభం కలగాలని మనసారా కోరుకుంటున్నాను.గ్రామాలలో యువత కూడా నిమజ్జనం సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు కాకుండా కలిసిమెలిసి సోదర భావంతో నిర్వహించుకోవాలని మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ తెలియజేశారు.వినాయకుని నిమజ్జనం రోజు చెరువు వద్ద ప్రజలు జాగ్రత్తలు పాటించాలని తొందరపడవద్దని మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ భక్తులను కోరారు.

# క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్ల పంపిణీ



**భీమదేవరపల్లి, ఆగస్టు 26(మేజర్ న్యూస్ సూర్య):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని క్షయ వ్యాధిగ్రస్తులకు మంగళవారం డా. ప్రదీప్ రెడ్డి ఆధ్వర్యంలో పోషకాహార కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డా. ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా వైద్యాధికారి డా. అప్పయ్య, జిల్లా క్షయ నివారణ అధికారిని డా. హిమబిందు చొరవతో క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. క్షయ వ్యాధిగ్రస్తులు చికిత్సతో పాటు, పోషకాహార కిట్లను వినియోగించుకొని వ్యాధి నుంచి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. దీంతోపాటు సరైన పోషక విలువలతో కూడిన ఆహారం తీసుకోవాలని సూచించారు. ఇందులో నర్సింగ్ ఆఫీసర్ మల్లీశ్వరి, ఫార్మసీ ఆఫీసర్ జ్యోతి, సూపర్వైజర్లు రాజయ్య, వైద్య సిబ్బంది రత్నభారతి, రాజు, సురేందర్, మహేందర్, వనజ, సత్యవేద ఉన్నారు.

# యూకలిప్టస్ చెట్లు తొలగించేందుకు ఆసక్తి గలవారు బహిరంగ వేలంలో పాల్గొనాలి




**జనగామ టౌన్ ఆగస్టు 26 మేజర్ న్యూస్ సూర్య:** జనగామ పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలలోని 132 చెట్లు తొలగించుటకు బహిరంగ వేలం సెప్టెంబరు ఒకటవ తేదీ మధ్యాహ్నం మూడు గంటలకు పాఠశాల ప్రాంగణంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా అటవీ క్షేత్ర అధికారి ఆర్ కొండల్ రెడ్డి తెలియజేశారు. వేలం పాటలో పాల్గొనే ఆసక్తి గల అభ్యర్థులు పదివేల రూపాయలు ఈ.ఎం.డి. జమ చేయవలసిందిగా కోరారు.

# సెయింట్ పీటర్ ఫార్మసీ కళాశాలకు స్వయం ప్రతిపత్తి హెూదా




**హసన్పర్తి, ఆగస్టు 26, మేజర్ న్యూస్ (సూర్య):** హనుమకొండ విద్యానగర్ లోని సెయింట్ పీటర్ ఫార్మసీ కళాశాలకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ స్వయం ప్రతిపత్తి హెూదా కళాశాలగా ప్రకటించింది. ఇందుకు సంబంధించి కాకతీయ యూనివర్సిటీ రిజిస్టార్ ప్రొఫెసర్ వి.రామచంద్రం అనుమతి పత్రాలను కళాశాల చైర్మన్ టి. జైపాల్ రెడ్డికి మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా టి. జైపాల్ రెడ్డి మాట్లాడుతూ.. 1995లో ప్రవేట్ కళాశాలలో మొట్టమొదటిగా రాష్ట్రస్థాయిలో ఫార్మసీ కళాశాలను స్థాపించి ఉత్తమ విద్యను అందిస్తూ తమ కళాశాల విద్యార్థులను దేశ విదేశాల్లో జాతీయ అంతర్జాతీయ పరిశ్రమలలో ఉన్నత స్థానాల్లో సేవలు అందింప చేసే విధంగా తయారు చేస్తున్నామని తెలిపారు. తమ కళాశాల ఇప్పటికే జాతీయ స్థాయిలో ఎన్.బి.ఏ, నాక్, సర్టిఫికేషన్ పొంది ఉన్నారని, జి పాట్ పీజీ సెట్లలో తమ విద్యార్థులు అధిక సంఖ్యలో జాతీయస్థాయిలో అర్హత పొందుతూ నైపర్ వంటి జాతీయస్థాయి కళాశాలలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. తమ కళాశాల స్వయం ప్రతిపత్తి పొందడం నూతన ఉత్సాహాన్ని కలిగిస్తుందని, ముందు ముందు మరింత ఉత్తమ విద్య అభ్యసించే బాధ్యత ఎక్కువైందని టి.జైపాల్ రెడ్డి గారు తెలిపారు. సెయింట్ పీటర్స్ కళాశాలలో చదివిన తమ విద్యార్థులు డాక్టరేట్ చదువు కోసం దేశంలోని నెంబర్ వన్ అయినా జే ఎస్ ఎస్ విశ్వవిద్యాలయం తో ఒప్పందం, అంతర్జాతీయ స్థాయిలో ఎంఎస్ చదువుతో ఉన్నత చదువుల కోసం అమెరికాలోని ఆల్బమ యూనివర్సిటీ తో ఒప్పందం విద్యార్థి దశలోనే పారిశ్రామిక ఉత్పత్తుల్లో అనుభవం కోసం దాదాపు 5 పరిశ్రమలతో ఒప్పందం కుదుర్చుకున్నారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజశ్రీ దుర్కే తెలిపారు. తమ కళాశాల స్వయంపతి పత్తి పొందడంలో సహకరించిన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు ప్రిన్సిపాల్ కృతజ్ఞతలు తెలియజేశారు. స్వయం ప్రతిపత్తి మంజూరు పత్రం సమర్పణలో కాకతీయ యూనివర్సిటీ రిజిస్టార్ ప్రొఫెసర్ వి.రామచంద్రం, అసిస్టెంట్ రిజిస్టర్ ప్రణయ్ కుమార్, కళాశాల చైర్మన్ టి.జైపాల్ రెడ్డి, సెక్రటేరీ నారాయణరెడ్డి, ప్రిన్సిపాల్ రాజశ్రీ దుర్కే, డిపార్ట్మెంట్ అధిపతి డాక్టర్ ప్రవీణ్, దేవానంద్ పాల్గొన్నారు.

# యువత రావాలి మార్పు కావాలని బీజేపీ పార్టీలో చేరిక



**నర్సంపేట ఆగస్టు 26 మేజర్ (న్యూస్) సూర్య :** ఖానాపురం మండలం కొడ్తిమాటు తండాకి చెందిన వివిధ పార్టీలకు చెందిన యువకులు భూక్యా రాజేందర్ ,భూక్యా చరణ్,భూక్యా వంశీ,భూక్యా రాహుల్,గుగులోత్ ప్రశాంత్,భూక్యా నవీన్,గుగులోత్ తరుణ్ బూత్ అధ్యక్షులు గుగులోత్ సతీష్,గుగులోత్ వెంకన్న ఆధ్వర్యంలో,మండల అధ్యక్షులు రాధారపు అశోక్ అధ్యక్షతన బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డిసమక్షంలో బీజేపీ పార్టీలో చేరార ఈ సందర్బంగా రాణా ప్రతాప్ రెడ్డిమాట్లాడుతూ మన దేశ ప్రధాని నరేంద్ర మోదీచేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై మన రాష్ట్రం కూడా అభివృద్ధి పథంలో నడవాలంటే బీజేపీతోనే సాధ్యమని పార్టీలో చేరుతున్న వారం దరికీ ధన్యవాదాలు అలాగే రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో యువతకే అవకాశం కల్పించి వారిని ప్రజాప్రతినిథులుగా చేసి వారిని రాజకీయంగా ముందుకు తీసుకెళ్తానని అన్నారు. ఈకార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు కొడియాల యాకస్వామి, మండల ప్రధానకార్యదర్శి కలకోటి సహదేవ్, అనిల్ పాల్గొన్నారు

# సినిమా రంగం లో కి పోయి పెద్ద సినిమా తీసిన చెన్నారావుపేట మండలం అక్కల్చెడ గ్రామానికి చెందిన యువకుడు

**నర్సంపేట ఆగస్టు 26 మేజర్ (న్యూస్) సూర్య:** వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం అక్కల్ చెడ గ్రామానికి చెందిన దేవరాజ్ అనే యువకుడు కొన్ని సంవత్సరాల క్రితం హైదరాబాద్ కి పోయి సినీ రంగం లోకి ప్రవేశం చేసాడు. చిన్న చిన్న షార్ట్ ఫిల్మ్ చేస్తూ సినీ



ప్రేక్షకులకు మంచి చిత్రం అందించాలనే తపన తో దర్శకుడు గా ఈ అమ్మాయిలంతా ఇంతేనా అనే సినిమా తీసాడు. దర్శకత్వంలో తనకు ఉన్న ప్రేమ తో ఈ సినిమా ని రూపొదించాడు. బాస్విక్ రెడ్డి ఆర్ట్ క్రియేషన్స్, డిఆర్ ప్రొడక్షన్స్ పై ఈ సినిమా త్వరలో రాబోతుంది. ఈ సందర్బంగా మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే మల్ల రెడ్డి మరియు మాజీ మంత్రి మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ ల తో ఈ సినిమా పోస్టర్ ని ఆవిష్కరించారు. కథ, స్క్రీన్ ప్లే,దర్శకుడు దేవరాజ్ మాట్లాడుతూ త్వరలోనే ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది అని హీరో డి రాజు, విజయ్ హీరోయిన్ కావ్య ఇతర నటులతో ఈ సినిమా ని రూపొందిచాము అని ప్రేక్షకులు ఈ సినిమా అందరించాలాని కోరాడు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేత

## - ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి



**దేవరుప్పుల ఆగస్టు 26 మేజర్ న్యూస్ (సూర్య):** దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన హమాలీ వర్కర్ చిట్టబోయిన వీరయ్య ఇటీవల ప్రమాదవశాత్తు మరణించగా మంగళవారం వారి ఇంటిని సందర్శించి మృతుడు వీరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్ జిల్లా విజయ డైరీ చైర్మెన్ కాసారపు ధర్మారెడ్డి మండల యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఇనుముల నాగరాజు గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పుల ఉప్పలయ్య విద్యార్థి విభాగం మండల అధ్యక్షుడు కొంగరి ఉమేష్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్డిరాజుల రమేశ్ తోటకూరి పాండుకృష్ణ బోనగిరి యాకస్వామి ఓడపల్లి రవి రామచంద్రూ నాయక్ మాజీ సర్పంచ్ రెడ్డిరాజుల రమేశ్ దౌపాటి రవి పల్లపు రవి జక్కుల గంగరాజు తోటకూరి వెంకన్న బుర్ర ప్రభాకర్ దౌపాటి నరసయ్య పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు యువజన నాయకులు సోషల్ మీడియా నాయకులు తదితరులు ఉన్నారు.

# మండల సమస్యలపై తహసిల్దార్ కు వినతి అందించిన బిజెపి నాయకులు



**తరిగొప్పుల ఆగస్టు 26 మేజర్ న్యూస్ :** ఈరోజు భారతీయ జనతా పార్టీ తరిగొప్పులమండల అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో మండలంలో గల పలు సమస్యలను పరిష్కరించాలని కార్యక్రమ ముఖ్య అతిథి జనగామ జిల్లా బిజెపి సీనియర్ నాయకులు శోభనబోయిన శివరాజ్ యాదవ్ తో తహసిల్దార్ కు మెమోరండంను అందించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ మండలం ఏర్పడి తొమ్మిది సంవత్సరాలు అయినప్పటికీ ఇప్పటివరకు ప్రభుత్వ కార్యాలయాలు ఎమ్మార్వో ఆఫీస్, పోలీస్ స్టేషన్ భవనాలు ఇప్పటివరకు సొంత భవనాలు లేక అద్దె ఇరుకు గదుల్లో ఇబ్బందులు పడుతూ విధులు నిర్వహిస్తున్నారు అన్నారు అదేవిధంగా మండలంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు , మండలంలో ఇటీవల దొంగల బీభత్సంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు కాబట్టి నిఘా నేత్రాలను సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు అర్హులైన ఇల్లు లేని పేద వారందరికీ ఇందిరమ్మ ఇల్లుఇవ్వాలన్నారు మండలానికి సంబంధించిన అన్ని గ్రామ పంచాయతీలకు లింకు రోడ్లు నిర్మించాలన్నారు ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు ఏడెల్లి రామ్ నర్సింహారెడ్డి ,మండల ప్రధాన కార్యదర్శి ప్రధాన కార్యదర్శులు పబ్బోజు రాంబ్రమాచారి, కొన్నెరాజు గిరిజన మోర్చా మండల అధ్యక్షులు మూడవత్ రాజు నాయక్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు కావటీ రాజు ,బూత్ అధ్యక్షులు రాజశేఖర్ ,బెల్లం రమేష్ ,జిలసతీష్ , యువమోర్చా నాయకులు రాజు యాదవ్ అనిల్ నాయక్ అంకం నాగభూషణం , సంపత్ రాజారామ్ తదితరులు పాల్గొన్నారు .

# నడికుడ మండలంలోని పంట పొలాలను సందర్శించిన శాస్త్రవేత్తల బృందం



**నడికూడ ఆగస్టు 26 మేజర్ న్యూస్ సూర్య :** ,తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం, వరంగల్ శాస్త్రవేత్తల బృందం నడికుడ మండలంలోని కంటాత్మకూరు గ్రామంలో పత్తి, వరి మరియు పసుపు పంట సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ శాస్త్రవేత్త మరియు కోఆర్డినేటర్ డాక్టర్ విజయ భాస్కర్ మాట్లాడుతూ పత్తి పంటలో ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో రసం పీల్చేచే పురుగుల నివారణకై వేప నూనె (1500 పి పి ఎం ) ఎకరాకు లీటర్ మందు చొప్పున లేదా అసిఫేట్ ఎకరాకు 300 గ్రాములు చొప్పున పిచికారి చేసుకోవాలని. ఆలస్యంగా విత్తిన పత్తిలో 1:20 నిష్పత్తిలో ఫ్లునికామైడ్ మందును నీటిలో కలుపుకొని బొట్టు పెట్టే పద్ధతి ద్వారా లేత కాండానికి అంటు విధంగా మొక్కలకు పూసుకోవాలి అని సూచించారు.మొక్కజొన్న లో కత్తెర పురుగులు , ఆకు మాడు తెగులు గమనించడం జరిగింది. కత్తెర పురుగు నివారణకు ఎమమెక్టిన్ బెంజోయేట్ మందు ఎకరాకు 80 గ్రా చొప్పున మొవ్విలో పడే విధంగా పిచికారి చేసుకోవాలని అలాగే ఆకుమాడు తెగులు నివారణగా ప్రాపికోనజోల్ అనే మందును ఎకరాకి 200 మిల్లి లీటర్ పిచికారి చేయాల్సిందిగా సూచించారు. ఆలస్యంగా వరి సాగు చేసేవారు స్వల్పకాలిక రకాలను సాగు చేయాలని కలుపు యాజమాన్యం పై జాగ్రత్త వహించాలని సూచించారు. గడ్డి జాతి కలుపు మొక్కల నివారణకు ఫినాక్సి ప్రాప్ ఈథైల్ (రైస్ స్టార్) అనే మందును ఎకరాకి 350 మిల్లీలీటర్ల చొప్పున 200 లీటర్ల నీటిలో కలుపుకొని పిచికారి చేసుకోవాల్సిందిగా సూచించారు. అలాగే వెడల్పాటి ఆకు కలుపు మరియు తుంగ నిర్మూలనకై ట్రై ఫోమో ఈత్ ఆక్సీ సల్ఫురాన్ ( కౌన్సిల్ ఆక్టివ్) మందును ఎకరానికి 90 గ్రాములు చొప్పున 200 లీటర్ల నీటిలో పిచికారి చేసుకోవాల్సిందిగా సూచించారు. పసుపు పంట లో అధిక వర్షాల సమయంలో దుంప కుళ్ళు మరియు దుంప పుచ్చు ఆశించే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు తెలియజేశారు. దుంపకుళ్ళు నివారణకు మొక్క మొదట్లో వర్షపు నీరు నిలవకుండా జాగ్రత్తలు తీసుకొని, మెటల్ ఆక్సిల్ మరియు మాంకోజెబ్ కలిగిన మందును 2.5 గ్రాములు లీటర్ నీటికి కలుపుకొని మొదలు తడిచేలా పిచికారి చేసుకోవాలి. దుంప పుచ్చు ఆశించకుండా దుంప ఈగ నివారణకు కార్బో ఫ్యూరాన్ 3 సిజి గుళికలను ఎకరానా 8 నుంచి 10 కిలోలు ఇసుకలో కలుపుకొని పొలమంతటా జల్లుకోవాలి. అలాగే పొటాష్ లోపం నివారణకు (13- 0- 45) 5 గ్రా లీటరు నీటికి కలుపుకొని ఆకుల పై పిచికారీ చేసుకోవాలి. ఈ బృందంలో శాస్త్రవేత్తలు డా రాజ్ కుమార్, డా ఆర్. విశ్వతేజ తో పాటు పోరిక.జై సింగ్ (మండల వ్యవసాయ అధికారి) ఏ ఈ ఓ గోపీనాథ్ పాటు అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

# రైతుల కష్టాలు కాంగ్రెస్‌కు పట్టవా

- నాడు లేని కష్టాలు నేడు ఎందుకు
- యుద్ధానికి యూరియాకి సంబంధం ఏంటిది....?
- బిజెపి నాయకుల మాటలు విడ్డూరంగా ఉన్నాయి
- తక్షణమే యూరియా కొరత నివారించాలి
- స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలి
- మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్



**మరిపెడ,ఆగస్టు 26,మేజర్ న్యూస్(సూర్య):** రైతుల కష్టాలు కాంగ్రెస్ పార్టీకి పట్టవా అని, నాడు లేని యూరియా కష్టాలు నేడు ఎందుకు వచ్చిందని డోర్నకల్ మాజీ శాసనసభ్యులు రెడ్యా నాయక్ ప్రశ్నించారు. మంగళవారం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మెన్ గుడిపుడి నవీన్ రావు ఆధ్వర్యంలో మరిపెడ మండల కేంద్రంలో జాతీయ రహదారిపై యూరియ కొరతపై రైతుల పక్షాన నిరసన చేపట్టగా ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.యూరియా కోసం నియోజకవర్గ ప్రజలు అష్ట కష్టాలు పడుతున్నారని, వాటిని నివారించే పనిలో ప్రభుత్వం లేదన్నారు.గత పదేళ్లలో రాని యూరియా కొరత నేడు ఎందుకు వచ్చిందో ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. వారం రోజులలో రైతులకు యూరియా ఇవ్వకుంటే ఉద్యమం ఉద్రిక్తత చేస్తామన్నారు.మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయని పాకిస్తాన్ కు యూరియాకు సంబంధం ఏంటిదో చెప్పాలన్నారు.మహిళలు యూరియా కోసం చెప్పులను క్యూలో చెప్పులు పెట్టి నిలబడడం బాధగా ఉందన్నారు.ఏనాడైనా ఈ సంఘటన రాలేదని పనులు మానుకొని పిల్లలను వదిలేసి రోజు మొత్తం క్యూలో నిలబడ కూడా యూరియా వాళ్లకి అందడం లేదు.ఎన్నికలలో ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందని రైతులకు రుణమాఫీ ఇవ్వకపోవడం రైతులను ఇబ్బంది పెట్టడం చాలా దారుణంగా ఉందన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గట్టి బుద్ధి చెప్పాలని కార్యకర్తలను పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువనేత డీఎస్ రవిచంద్ర, మాజీ ఓ డి సి ఎం ఎస్ చైర్మన్ కుడితి మహేందర్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి బాలిని మాణిక్యం,సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీను,టిఆర్ఎస్ నాయకులు గుగులోతు వెంకన్న,కాలు నాయక్, రాంబాబు నాయక్, రవీందర్ నాయక్,పాల్గొన్నారు



## దేవరావును పరామర్శించిన నాగుర్ల



**నడికుడ ఆగస్టు 26 మేజర్ న్యూస్ సూర్య :** నడికూడ మండలం నర్సక్క పల్లి గ్రామానికి చెందిన వరికల దేవరావు ద్విచక్ర వాహన ప్రమాదానికి గురికాగా సమాచారం తెలుసుకొని నర్సక్క పల్లి గ్రామంలో దేవరావు నివాసంలో ఆయనను పరామర్శించిన రైతు రుణ విమోచన మాజీ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు. ప్రమాద సంఘటన గురించి వివరాలు తెలుసుకొని ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వీరు వెంట టిఆర్ఎస్ జిల్లా నాయకులు నాగూర్ల సంతోష్ వరికెల కిషన్ రావు లోనే సతీష్ మొకిడి రాజయ్య మోడే మోహన్ రావు సురావు రాజయ్య మూర్తల దేవేందర్ గ్రామపకమిటి అధ్యక్షులు తాళ్లపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు

## భీమదేవరపల్లి లో బోధనాభ్యసన కృత్య మేళా



**భీమదేవరపల్లి, ఆగస్టు 26(మేజర్ న్యూస్ సూర్య):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల స్థాయి ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల బోధనాభ్యసన సామాగ్రి మేళాను మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో వీరేశం, ఎంఈఓ సునీతా రాణి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ పాఠశాలల నుంచి తయారుచేసిన బోధన సామాగ్రిని ప్రదర్శించారు. ఎంపీడీవో వీరేశం మాట్లాడుతూ విద్యార్థులకు బోధన సామాగ్రితో విద్యను బోధించడం వల్ల బోధన సులభతరం అవుతుందన్నారు. విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే పద్ధతుల్లో బోధించవచ్చుని, ప్రతి పాఠశాలలో తప్పనిసరిగా బోధన సామాగ్రిని వినియోగించి బోధనను సమర్ధవంతంగా బోధించాలని సూచించారు. ఎంఈఓ సునీత రాణి మాట్లాడుతూ విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను పెంపొందించడం ఉపాధ్యాయుల బాధ్యత అన్నారు. అనంతరం జిల్లాస్థాయికి ఎంపికైన పాఠశాలల ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రెహమాన్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకులే పర్యావరణ రక్షకులు



**జనగామ జిల్లా. సూర్య ప్రతినిధి ఆగస్టు 26):** జనగామ జిల్లా కేంద్రంలోని ఆర్యభట్ట హైస్కూల్లో వినాయక చవితి సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల చేత మట్టి వినాయకులను తయారు చేయించి, వాటి అవసరం, ప్రాముఖ్యత గురించి ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాలు పర్యావరణానికి కలిగించే నష్టాన్ని వివరించి, మట్టి వినాయకులనే ఆరాధించాలని సూచించారు. అదేవిధంగా వినాయక చవితి పండుగ విశేషాలు, దాని ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ సురేష్ చంద్ర, ప్రిన్సిపాల్ సృజన చంద్ర, ఉపాధ్యాయులు, విద్యార్థులు శ్రీ విగ్నేష్ పటేల్, ఈశాన్విత పాల్గొన్నారు.

# ప్రజలను సాధికారత వైపు మరలించాలి

## - ఎంపీడీవో క్రాంతి..

కేసముద్రం, ఆగస్టు 26: ఉల్లాస్ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేసి నిరక్షరాస్యుల సంఖ్యను గణనీయంగా తగ్గించి, ప్రజలను సాధికారతవైపు మరలించాలని కేసముద్రం ఎంపీడీవో క్రాంతి కోరారు. మంగళవారం కేసముద్రం మండల విద్యాధికారి కాలేరు యాదగిరి అధ్యక్షతన కేసముద్రం స్టేషన్ జడ్పీ హైస్కూల్ నందు అండర్స్టాండింగ్ లైఫ్ లర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ ఏ సొసైటీ (యుఎల్ఎల్ఏ ఎస్) శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి హాజరైన ఎంపీడీవో క్రాంతి మాట్లాడుతూ.. ఉల్లాస్ కార్యక్రమాన్ని సక్రమంగా అమలుపరిచి 2027 వరకు నిరక్షరాస్యతను నిర్మూలించాలని కోరారు.

**నిరక్షరాస్యత నిర్మూలనకు కృషి చేయాలి ఎంఈఓ కాలేరు యాదగిరి..**

నిరక్షరాస్యత నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మండల విద్యాధికారి కాలేరు యాదగిరి అన్నారు. ఎంఈఓ కాలేరు యాదగిరి ఉల్లాస్ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించి, వయోజన విద్య ప్రాముఖ్యత అందులో ఉపాధ్యాయుల,వివోఏ ల భాగస్వామ్యం గూర్చి వివరించారు. అదేవిధంగా గ్రామస్థాయిలో వాలంటరీ టీచర్లకు శిక్షణను సమర్థవంతంగా ఇచ్చి ఉల్లాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం స్టేషన్ జడ్పీ హైస్కూల్ హెచ్ఎం బండెల రాజు, ఏపిఎం కృష్ణమూర్తి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, సీసీ లు, వివోఏ లు, సీఆర్పిలు పాల్గొన్నారు.



# అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

## - రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలి
## - సిపిఐ (ఎంఎల్)న్యూ డెమోక్రసీ




మహబూబాబాద్ ఆగస్టు 26 మేజర్ న్యూస్ (సూర్య) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలముందు రాష్ట్ర ప్రజలకి అనేక హామీలను ఇవ్వడం జరిగింది. ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదు. అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరీ చేయాలని,రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తు మంగళవారం మహబూబాబాద్ పట్టణం లోని బట్టుఅంజన్న నగర్ లో జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ పార్టీ జిల్లా కార్యదర్శి సనప పోమ్మయ్య పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు తెలంగాణ రాష్ట్ర ప్రజలకి అనేక వాగ్దానాలు ఇచ్చింది. ఎన్నికలు జరిగి రెండు సంవత్సరాలు కావొస్తుంది, ఇంతవరకు ప్రజలకిచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయక పోగా అనేక కుంటి సాకులు చెప్పుతూ హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తుందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తున్న వారిపై అక్రమ కేసులు పెడుతుందన్నారు. రాష్ట్రంలో అర్హులైన పేదవారికి ఇళ్లు ఇవ్వాలని కోరగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరీ చేసి వాటికి అనేక ఆంక్షలు,నిబంధనలు విధిస్తూ ప్రజలను అనేక విధాలుగా ఇబ్బందులపాలు చేస్తుందన్నారు. అంతే కాకుండా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ప్రభుత్వ అధికారులు ఎంపిక చేయాల్సి ఉండగా అధికార పార్టీ నేతలే ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను ఎంపిక చేస్తు వాళ్ళకి అనుకూలమైన వారికి ఇస్తున్నారని పోమ్మయ్య అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా పారదర్శకంగా వ్యవహరించి అర్హులైన వారందరికీ ఎలాంటి షరతులు లేకుండా ఇందిరమ్మ ఇండ్లు మంజూరీ చేయాలని,అలాగే ఆరు గ్యారంటీలను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.కె మదార్, ఏఐకెఎంఎస్ జిల్లా కార్యదర్శి బండపల్లి వెంకటేశ్వర్లు,పార్టీ కేసముద్రం సబ్ డివిజన్ కార్యదర్శి కన్నంతరెడ్డి భాస్కర్ రెడ్డి, పి ఓ డబ్ల్యు జిల్లా నాయకులు జిన్నా కవిత, ఐఎఫ్టియు జిల్లా నాయకులు సట్ల యాకయ్య, పి వై ఎల్ నాయకులు దారావత్ సుమన్, గుగులోత్ గణేష్, ఏఐకెఎంఎస్ జిల్లా నాయకులు బానోత్ వీరన్న, బట్టు అంజన్న నగర్ వాసులు దారంగుల ఎల్లమ్మ, సంపంగి పచ్చయ్య, శ్రీదేవి, దారంగుల వెంకన్న, జిల్లల వెంకటలక్ష్మి, బోయిన ఉప్పలయ్య, బాగా శ్రావణి, ఆలకుంట్ల సాయిలు, బానోత్ వీరన్న, యశోద, సంపంగి రాజశేఖర్, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగాన్ని ఆదుకోవాలి

## తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్

భీమదేవరపల్లి, ఆగస్టు 26(మేజర్ న్యూస్ సూర్య): దేశవ్యాప్తంగా యూరియా కొరతతో రైతాంగం అల్లాడుతోందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యూరియా కొరతను అరికట్టి రైతాంగాన్ని ఆదుకోవాలని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్ అన్నారు. మంగళవారం భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూరులో ఆయన మీడియాతో మాట్లాడారు. దేశవ్యాప్తంగా యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ఒక రైతుకు ఒక యూరియా బస్తా మాత్రమే ఇవ్వడం సబబు కాదన్నారు. ఒక ఎకరానికి ఒక యూరియా బస్తా సరిపోయే పరిస్థితి లేదని, సరైన సమయంలో పంటలకు యూరియా వేయలేని పక్షంలో పంట దిగుబడి తగ్గిపోయే ప్రమాదం ఉందన్నారు. ఇప్పటికే అకాల వర్షాలతో అన్నదాతలు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బహిరంగ మార్కెట్ లో యూరియా కృత్రిమ కొరతను నిరోధించి, సకాలంలో అవసరమైన మేరకు రైతులకు యూరియా అందేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. వెంటనే రైతాంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.



# మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి



నర్సంపేట ఆగస్టు 26 మేజర్ (న్యూస్ )సూర్య: రంగా పూర్ గ్రామ మాజీ సర్పంచ్ గోనే రాంబాబు తండ్రి గోనె యాకయ్య అనారోగ్యంతో మృతి చెందగా భౌతిక దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి, అంతిమయాత్రలో పాల్గొన్న నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి , మరియు బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు డాక్టర్ బానోతు సారంగపాణి , పాక్స్ చైర్మన్ చెట్టు పల్లి మురళీధర్ , మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ పాలెపు రాజేశ్వరరావు ,మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఉడుగుల ప్రవీణ్ గౌడ్ , మాజీ సర్పంచులు చీకటి ప్రకాష్, నానబోయిన రాజారాం యాదవ్, మాజీ ఎంపిటిసీలు పాలెపు రవీందర్ రావు, గువులోతు సారయ్య, పాక్స్ మాజీ డైరెక్టర్ సట్ల శ్రీనివాస్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ ప్రభాకర్ గార్ల తో పాటు బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు జెట్టి వేణు, మాజీ ఎంపిటిసి పాలెపు రవీందర్ రావు, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు కస్రోజు రామ్మూర్తి, మధు, గోలియా, రాజు నాయక్, సంపత్ తో పాటు బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, మండల, గ్రామ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు అంతిమయాత్ర లో పాల్గొన్నారు.

# మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని రక్షిద్దాం

## - బయ్యారం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సుమన్ రెడ్డి



బయ్యారం, మేజర్. న్యూస్ సూర్య ఆగస్టు 26: వినాయక చవితి మన సంస్కృతిలో అత్యంత ఆనందదాయకమైన పండుగ. ప్రతి సంవత్సరం ఇది కోట్లాది మంది భక్తులను ఒకచోట చేర్చుతుందని, భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించాలంటే ఇప్పటి నుంచే మార్పు అవసరం అని బయ్యారం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సంకపల్లి సుమన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం వారు మాట్లాడుతూ 100 శాతం మట్టి గణపతులను మాత్రమే పూజిద్దాం. పర్యావరణ హితమైన పద్ధతుల్లో ఉత్సవాలను జరుపుకుందామని సుమన్ రెడ్డి పిలుపునిచ్చారు. గణేశ్ చతుర్థి వేడుకలు భక్తి శ్రద్ధలతో జరుపుకోవడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని అందరికీ సూచించారు.పండుగ సందర్భంగా మట్టితో తయారు చేసిన వినాయక విగ్రహాలను పూజించాలని తెలిపారు. మట్టి విగ్రహాలు సహజసిద్ధంగా కరిగిపోతాయి కాబట్టి జల వనరులకు ఎటువంటి హానీ కలిగించవని వివరించారు.అదే సమయంలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారు చేసిన విగ్రహాలు,వాటిపై ఉపయోగించే రసాయనిక రంగులు నీటిలో కరుగుతూ నదులు,చెరువులు,కాలువలు,బావులు వంటి నీటి వనరులను కలుషితం చేసే ప్రమాదం ఉందని సూచించారు.దీనివల్ల నీటి జీవవైవిధ్యం నాశనమయ్యే అవకాశం ఉందని,అలాగే మనుషుల ఆరోగ్యంపై కూడా ప్రతికూల ప్రభావాలు పడతాయని వివరించారు. మట్టి విగ్రహాలను ప్రతిష్టించడం వల్ల పర్యావరణ సమతుల్యత కాపాడబడటమే కాకుండా భవిష్యత్ తరాలకు పరిశుభ్రమైన జీవన వాతావరణాన్ని అందించే అవకాశం ఉంటుందని తెలిపారు.ఈ పండుగను ఆధ్యాత్మికత,భక్తి,ఆనందంతో పాటు పర్యావరణహితం గానూ మార్చుకుందాం అని భక్తులకు పిలుపు నిచ్చారు.. ప్రతీ ఒక్కరూ మట్టి గణపతులను ప్రతిష్టించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని, ప్రతి ఒక్కరూ మట్టి గణపతిని మాత్రమే పూజించాలని తెలిపారు.

# రైతుల సమస్యలు విస్మరించి రాజకీయ యాత్రలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ

## నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి



**నర్సంపేట ఆగస్టు 26 మేజర్ (న్యూస్) సూర్య :** రాష్ట్రంలో యూరియా కుంభకోణానికి పాల్పడుతున్న రేవంత్ ప్రభుత్వం. మార్కెట్ ధర కంటే అధిక ధరకు నానో యూరియా అమ్ముతూ రైతులను ఆర్థికంగా దోచుకుంటున్న ప్రభుత్వాలు. యూరియా అడిగిన రైతుల పైన పిడిగుద్దులతో కాంగ్రెస్ దండయాత్ర. రాష్ట్రంలో రైతులకు 1267 కోట్లు బోనస్ ఉమ్మడి వరంగల్ జిల్లాలో 262 కోట్లు బోనస్ ఎగవేసి బోగస్ యాత్రలు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ రైతులు కష్టాల్లో ఉంటే కాంగ్రెస్ పార్టీ అంగు ఆర్భాటాలతో విజయ యాత్రలు చేస్తున్నది. వరంగల్ డిక్లరేషన్‌లో చెప్పిన రుణమాఫీ, కౌలు రైతులు ,రైతు కూలీలకు ఇచ్చిన హామీలపైన,ఎగబెట్టిన రైతూ భరోసా పైన ఎందుకు ప్రస్తావించడం లేదు.ప్రభుత్వం పేరుతో యాత్ర చేయడానికి భయం ఎందుకు స్థానిక సంస్థల ఎన్నికల కోసమే ఈ రాజకీయ యాత్రలు. యూరియా కొరత పైన ముఖ్యమంత్రి ,ప్రధాన మంత్రిని ఎందుకు నిలదీయడు.యూరియా కొరత పైన కాంగ్రెస్, బిజెపి పార్టీల మధ్య ఉన్న లాలూచీ ఒప్పందం ఏంటి.52 సార్లు ఢిల్లీకి వెళ్లిన ముఖ్యమంత్రి ఒక్కరోజు కూడా రైతుల కోసం ఢిల్లీలో కేంద్ర మంత్రులను, ప్రధానమంత్రిని కానీ పత్రికా సమావేశం ఏర్పాటు చేసి ఎందుకు అడగడం లేదు. యూరియా జాతీయ సమస్య అయితే పార్లమెంట్లో ప్రతిపక్ష నాయకునిగా ఉన్న రాహుల్ గాంధీ ఎందుకు స్పందించడు. యూరియా కోసం క్యూలైన్లలో నిలబడిన రైతులను అవమానిస్తున్న కాంగ్రెస్ మంత్రులు బిజెపి పార్టీని, కేంద్రాన్ని ఎందుకు ప్రశ్నించడం లేదు.క్యూలైన్లలో నిలబడే వేలమంది రైతులు నిజంగా బిఆర్ఎస్ పార్టీ రైతులే అయితే స్థానిక సంస్థల ఎన్నికల్లో మీ పార్టీకి డిపాజిట్లు కూడా రావు.రైతులకు ,రైతుకూలీలకు కౌలు రైతులకు ఇచ్చిన హామీలు ఎగవేసి కాంగ్రెస్ పార్టీ బోగస్ యాత్రలు చేస్తుంది.యూరియా కొరత కాంగ్రెస్ పార్టీ సృష్టించిన కృత్రిమ కొరత మాత్రమే.కాంగ్రెస్ పార్టీ నాయకులు యూరియా కోసం లైన్ లలో ఎందుకు నిలబడటం లేదు వారికి యురియాతో పని లేకుండానే పంటలు పండిస్తున్నారా రాష్ట్రంలో జిల్లాలో ఒక్క సాగునీటి ప్రాజెక్టును చేపట్టి పూర్తి చేయలేదు.ఒక్క ఎకరానికి అదనంగా సాగునీరు అందివ్వలేని అసమర్ధ కాంగ్రెస్ పార్టీ మరియు ప్రభుత్వనికి ఎలాంటి యాత్రలు చేసే అర్హత లేదు.420 హామీలు ,ఆరు గ్యారెంటీలతో తెలంగాణ ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి రానున్న స్థానిక ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు.

# మండలంలోని పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేత



## - ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి



**దేవరుప్పుల ఆగస్టు 26 మేజర్ న్యూస్ (సూర్య):** దేవరుప్పుల మండల పరిధిలోని మంగళవారం పలు బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసిన పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి. ఈ సందర్భంగా దేవరుప్పుల మండల కేంద్రంతో పాటు కోలుకొండ అప్పిరెడ్డిపల్లి చిన్నమడూర్ బంజర నీర్మాల కామారెడ్డిగూడెం దేవునిగుట్ట తండా దుబ్బతండా పలు గ్రామాలలో పర్యటించి బాధిత కుటుంబాలను పరామర్శించి కాంగ్రెస్ పార్టీ మీ కుటుంబాలకు ఎల్లవేళలా అండగా ఉంటుందని ధైర్యాన్ని చెప్పి ఓదార్చారు. ఈ కార్యక్రమాలలో ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరామ్ జిల్లా విజయ డైరీ చైర్మెన్ కాసారపు ధర్మారెడ్డి మండల యూత్ అధ్యక్షుడు పులిగిల్ల వెంకన్న ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఇనుముల నాగరాజు గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పుల ఉప్పలయ్య వంగ దశరథ ఓడపల్లి పుల్లయ్య విద్యార్థి విభాగం మండల అధ్యక్షుడు కొంగరి ఉమేష్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్డిరాజుల రమేశ్ తోటకూరి పాండుకృష్ణ బోనగిరి యాకస్వామి ఓడపల్లి రవి రామచంద్రూ నాయక్ దావెర అనిల్ మాజీ సర్పంచ్ రెడ్డిరాజుల రమేశ్ మాజీ ఎంపిటిసి ఎండి జాకీర్ హుస్సేన్ వంగాల మల్లయ్య కూర్నాల రవి దుద్దుల పరుశురాములు దౌపాటి రవి పల్లపు రవి జక్కుల గంగరాజు తోటకూరి వెంకన్న బుర్ర ప్రభాకర్ కడారి అంజయ్య దౌపాటి నరసయ్య గుగులోతు నరేందర్ రాజేందర్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు సోషల్ మీడియా నాయకులు ప్రదీప్ సాత్విక్ అశోక్ యువజన నాయకులు తదితరులు ఉన్నారు.

# వాహనాల బహిరంగ వేలం పాట...

**మహబూబాబాద్ ఆగస్ట్ 26 మేజర్ న్యూస్ (సూర్య)** సారాయి, బెల్లం సరఫరా చేస్తూ వివిధ కేసులలో పట్టుబడినటువంటి వాహనాలను వరంగల్ డిప్యూటీ కమిషనర్ జి.అంజన్ రావు,మహబూబాబాద్ జిల్లా ఎక్సైజ్ అధికారి బి.కిరణ్ ల ఆదేశాల మేరకు తేది 03 సెప్టెంబర్ 2025 (బుధవారం) ఉదయం 10:00 గంటలకు మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్ లో బహిరంగ వేలం పాట మహబూబాబాద్ డిపి ఈవో ఆధ్వర్యంలో నిర్వహించబడునని మహబూబాబాద్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చిరంజీవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.వేలంపాటలో పాల్గొనదలచిన వారికి పలు సూచనలు చేశారు.ఇట్టి వేలంపాటలో పాల్గొనదలచిన వారు అట్టి వాహన ధర (అప్సెట్ ప్రైస్)లో 50% జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఆఫీసర్ మహబూబాబాద్ పేరున డిడి తీయవలెననీ,వాహనాల వివరాలు ఎక్సైజ్ స్టేషన్ మహబూబాబాద్ లో ఉన్నాయని, ఇట్టి వేలంపాటలో పాల్గొనదలచిన వారు ముందుగా వాహనాలను చూసుకుని వేలం పాటలో పాల్గొనలాన్నారు. వేలంపాటలో పాల్గొని వేలంలో వాహనం వచ్చిన తర్వాత అట్టి వాహనం తీసుకోని యెడల అతని యొక్క డిడి ప్రాఫిట్ (జప్తు )చేయడం జరుగుతుందన్నారు. ఒకవేళ వేలంపాటలో పాల్గొని వాహనం రాకుంటే వారి డిడి వారికి తిరిగి ఇవ్వబడుతుందని తెలిపారు. వేలంపాటలో పాల్గొనదలచిన వారు ప్రతి వాహనంకు విడిగా అట్టి వాహనం యొక్క అప్సెట్ ప్రైస్ లో సగం(50%) డిడి చెల్లించవలెనని, దరఖాస్తు తో పాటు ఆధార్ కార్డు జిరాక్స్ కూడా సమర్పించలని తెలిపారు.వేలంపాటకు దరఖాస్తులు 27 ఆగస్టు 2025 నుండి 02 సెప్టెంబర్ 2025 సాయంత్రం 5:00 గంటల వరకు మాత్రమే తీసుకోబడతాయనీ,వేలంపాట రోజు అనగా 03 సెప్టెంబర్ 2025 నాడు ఎలాంటి దరఖాస్తులు తీసుకోబడవనీ తెలిపారు.వేలం పాటలో వాహనం తీసుకున్నవారు అదే రోజు మొత్తం అమౌంట్, జీఎస్టీ(12 % లేదా 18%)తో కలిపి చెల్లించాలన్నారు.

# కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఏల సుందర్

## - కామారెడ్డిగూడెం ఎంపీటీసీ క్లస్టర్ ఇంచార్జ్ ఏల సుందర్



**దేవరుప్పుల ఆగస్టు 26 మేజర్ న్యూస్ (సూర్య):** దేవరుప్పుల మండలంలోని కామారెడ్డిగూడెం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు దండు రాజు తాతయ్య దండు కొండయ్య (65) ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ మరణించగా మంగళవారం వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులను తెలుసుకొని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు కార్యకర్త ఇంటిని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలియజేసి రూ.5000 వేలు ఆర్థిక సహాయం అందజేసిన బీఆర్ఎస్ మండల ముఖ్య నాయకులు కామారెడ్డిగూడెం ఎంపీటీసీ క్లస్టర్ ఇంచార్జ్ ఏల సుందర్. ఈ కార్యక్రమంలో వారి వెంట మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎల్లోబోయిన గిరి యాదవ్ కార్యదర్శి తాళ్లపెల్లి మహేష్ సీనియర్ నాయకులు బిళ్ళ యాదవరెడ్డి మరాఠీ మల్లేష్ మోలుగురి సోమనర్సయ్య దండు సోమయ్య గాదరి శ్రీకాంత్ గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# బమ్మెరలో ఘనంగా వీరభద్రుని జయంతి వేడుక



**పాలకుర్తి ఆగస్టు 26 మేజర్ న్యూస్ (సూర్య):** పాలకుర్తి మండలం బమ్మెర గ్రామంలో శ్రీ పోతన సాహిత్య కళావేదిక ఆధ్వర్యంలో మంగళవారం వీరభద్రుని జయంతిని ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం భాద్రపద మాసంలో మొదటి మంగళవారం రోజున వీరభద్రుని జయంతిని జరుపుకుంటారు. బమ్మెర పోతన రచించిన మొట్టమొదటి కావ్యం వీరభద్ర విజయం రచించిన రోజు కూడా ఇదే కావటం విశేషం ఈ సందర్భంగా శ్రీ పోతన సాహిత్య కళావేదిక సభ్యులు వీరభద్రుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా వీరభద్రున్ని,బమ్మెర పోతన లను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ పోతన సాహిత్య కళావేదిక అధ్యక్షులు మాన్యపు భుజందర్, ప్రధాన కార్యదర్శి దేవసాని ఉపేందర్, కళ్లెం నరసింహులు, దేవసాని నరేష్, సోమ సాయి, బత్తిని రవి, మాడరాజు సోమయ్య, భార్గవ్, అఖిల్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.